

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు. పుంగనూరులో పెద్దిరెడ్డి ఎలా గెలుస్తాడో నేను చూస్తా. సొంత జిల్లాలోనే నన్ను అడ్డుకుందామని చూస్తారా?. పెద్దిరెడ్డి ఖబడ్దార్.. జాగ్రత్తగా ఉండు. వైసీపీ నేతల కింద భూమి కంపిస్తోంది. అందుకే నా పర్యటనకు అడ్డు తగులుతున్నారు. నాపై దాడికి యత్నించి.. చిత్తూరు జిల్లా బంద్‌కు పిలుపునిస్తారా?. జిల్లా ఎస్పీ పెద్దిరెడ్డికి ఊడిగం చేస్తాడా? నన్ను కట్టడి చేయటం ఈ సైకోల వల్ల కాదు. - చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2313.5 కి.మీ.**

నేడు సుగాలీ సామాజిక వర్గీయులతో ముఖాముఖి

## పులివెందుల ప్రభంజనంతో బెంబేలెత్తి...

# చంద్రబాబు యాత్రను అడ్డుకునేందుకు జగన్ శిబిరం కుట్ర

- రణరంగంగా మారిన అంగళ్లు, పుంగనూరు
- టీడీపీ బ్యానర్లు చించి, రాళ్ల దాడులతో రెచ్చగొట్టిన వైసీపీ కార్యకర్తలు
- టీడీపీ వారిపైనే లాఠీఛార్జ్, భాష్పవాయువు ప్రయోగం చేసిన పోలీసులు
- గాయపడ్డ పలువురు టీడీపీ కార్యకర్తలు
- చిందిన కార్యకర్తల ప్రతి రక్తపుబొట్టు నా రక్తపుబొట్టుతో సమానమన్న చంద్రబాబు
- మేం ఎవరి జోలికి పోము... మా జోలికి వస్తే వదిలిపెట్టం
- విధ్వంసానికి కారణం మంత్రి పెద్దిరెడ్డేనన్న టీడీపీ అధినేత - విచారణకు డిమాండ్
- నీ రోజులు దగ్గరపడ్డాయని పెద్దిరెడ్డికి హెచ్చరిక



వైసీపీ దాడిలో గాయపడ్డ తెదేపా కార్యకర్తను పరామర్శిస్తున్న చంద్రబాబు

వైసీపీ దాడిలో గాయపడి తీవ్రంగా రక్తమోడుతున్న తెదేపా కార్యకర్త





తెదేపా శ్రేణులపై పోలీసులే రాళ్లు రువ్వుతున్న దృశ్యం

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో బుధవారం నాడు జరిగిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన భారీ విజయవంతం కావడంతో ఖంగుతిన్న జగన్ శిబిరం నిన్న అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి, చిత్తూరు జిల్లా పుంగనూరులో చంద్రబాబు పర్యటనలను అడ్డుకోవటానికి హింసకు దిగజారి పలుచోట్ల రణరంగ పరిస్థితులను కల్పించారు. తంబళ్లపల్లి నియోజకవర్గం కురబల మండలం అంగళ్లు గ్రామంలోకి చంద్రబాబు ప్రవేశించేటప్పుడు... తదనంతరం మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులోనూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు బీభత్సాన్ని సృష్టించారు.

అంగళ్లు గ్రామం వద్ద తెలుగుదేశం బ్యానర్లు చించివేసి, రాళ్ల దాడులతో వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం వారిని కావాలని రెచ్చగొట్టారు. దాడి చేసిన వారిని అడ్డుకోవాల్సిన పోలీసులు కొంతసేపు చోద్యం చూసి తెలుగుదేశం కార్యకర్తలపైనే లాఠీలు ఝళిపించి, భాష్పవాయివు ప్రయోగం కూడా చేశారు. అయినా తెలుగుదేశం కార్యకర్తలు వైసీపీ వారిని ధీటుగా ఎదుర్కొన్నారు. అంగళ్లు వద్ద తాము చేసిన దాడికి చంద్రబాబు బెదిరిపోతారని వైసీపీ నాయకులు, మూకలు ఆశించగా... రెట్టించిన పట్టుదలతో ఓపెన్ టాప్ జీపులో ఆయన పుంగనూరు చేరుకున్నారు. దీంతో వైసీపీ మూకలు పుంగనూరులో మరింత బీభత్సాన్ని సృష్టించారు.

అంగళ్లు వద్ద వైసీపీ వారి దాడి అనంతరం చంద్రబాబు ప్రసంగిస్తూ... అధికారపార్టీ వారి దాడిలో చిందిన కార్యకర్తల ప్రతి రక్తపు బొట్టు తన రక్తపు బొట్టుతో సమానమని... మీరు మర్యాదగా ఉంటే మేము అలానే ఉంటాం... మీరు యుద్ధం ప్రకటిస్తే మేము సరైన రీతిలో జవాబు చెబుతాం అని స్పష్టం చేశారు. ఈ దాడికి మంత్రి పెద్దిరెడ్డి కారణమంటూ... నీ రోజులు లెక్కపెట్టుకో అని హెచ్చరించారు. నేను పులివెందుల గడ్డపైనే పొలికేక వేశాను... నువ్వొక లెక్కా అని అన్నారు.

నేను చిత్తూరు జిల్లాలోనే పుట్టాను... ఇక్కడి నీళ్లే తాగి ఇక్కడే పెరిగాను... మీకు దమ్ముంటే పోలీసుల అండలేకుండా రండి తేల్చుకుందాం అని చంద్రబాబు సవాల్ చేశారు. వైసీపీ మూకలను అదుపు చేయలేని పోలీసులనుద్దేశించి మీకు చేతగాకపోతే తప్పుకోండి... డీఎస్పీ నీ బాధ్యత నిర్వర్తించకలేకపోతే యూనిఫాం తీసేయ్ అని అంటూ ఎవడో పిల్లకుంక రాయి వేస్తే భయపడమని చంద్రబాబు స్పష్టం చేసి పుంగనూరు పోయి తేల్చుకోవడానికి సిద్ధమేనని అన్నారు.

- మిగతా 2లో..

## నిప్పులా బ్రతికే కుటుంబం మాది

# పరువు నష్టం కలిగిస్తే సహించేది లేదు: నారా లోకేష్

- జగన్ లా అవినీతికి పాల్పడలేదు
- చంద్రబాబుని, నన్ను అరెస్ట్ చేయలేక తప్పుడు ఆరోపణలకు దిగజారారు
- ప్రతి ఏటా ఆస్తులు ప్రకటించే ఏకైక రాజకీయ కుటుంబం మాది
- జగన్‌కి జైలు మేట్స్.. నాకు క్లాస్ మేట్స్ ఉన్నారు
- తప్పుడు ఆరోపణలపై 8 కేసులు వేశాను.. ఎవరినీ వదిలిపెట్టను
- రెండు పరువు నష్టం కేసుల్లో వాంగ్మూలం ఇచ్చిన లోకేష్
- అమరావతి ఆర్-5 జోన్ పేరుతో జగన్‌రెడ్డి పచ్చిమోసం
- మంగళగిరిలో పేదలకు 20వేల ఇళ్లు కట్టిస్తాను

6



లోపలి పేజీల్లో..


చంద్రబాబుపై దాడి పట్ల భగ్గుమన్న టీడీపీ నేతలు 11

పరామర్శించడానికి తీరిగ్గా వస్తా: జగన్‌రెడ్డి 5

రాహుల్‌కు ఊరట... శిక్షపై స్టే 15

పేదల పేరుతో మరో జగన్నాటకం: పట్టాభి 9

చంద్రబాబు, లోకేష్ భద్రతపై నివేదిక కోరిన కేంద్రం 3

## పులివెందుల ప్రభంజనంతో బెంబేలెత్తి...

# చంద్రబాబు యాత్రను అడ్డుకునేందుకు జగన్ శిబిరం కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఓపెన్ టాప్ జీపులో చంద్రబాబు పుంగనూరుకు బయలు దేరారు. పుంగనూరు ప్రవేశించడానికి అనుమతి లేదంటూ చంద్రబాబును అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించారు. భీమగానిపల్లి వద్ద దారిపై లారీలు, వాహనాలు అడ్డుపెట్టి పోలీసులు చంద్రబాబును ఆపే ప్రయత్నం చేశారు. టీడీపీ కార్యకర్తలకు పోలీసులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. తెలుగుదేశం శ్రేణులపై పోలీసుల లాఠీఛార్జీ, బాష్పవాయివు ప్రయోగించిన పోలీసులు గాల్లోకి కాల్పులు కూడా జరిపారు.

అడ్డంకులను అధిగమిస్తూ పుంగనూరు బైపాస్‌కు చంద్రబాబు చేరుకున్నారు. అక్కడ ప్రసంగిస్తూ... ఈ రోజు జరిగిన విధ్వంసాన్ని జీవితంలో మర్చిపోలేను... దీనికి కారణం పెద్దిరెడ్డి... అయనకు పోలీస్ యంత్రాంగం సహకరించింది. ఈ ఘటనపై విచారణ జరిపించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. నేను మళ్లీ పుంగనూరు వస్తా... పట్టణమంతా పర్యటిస్తా... పుంగనూరు పెద్దిరెడ్డి తాత జాగీరా? అని ప్రశ్నించారు. నెత్తురోడుతున్న నెలబడిన కార్యకర్తలను అభినందిస్తూ... చల్లా బాబుపై దెబ్బపడితే నాపై పడినట్లే... మీ నుంచి కారిన ప్రతి రక్తపు చుక్కా నానుంచి కారినట్లేనని చంద్రబాబు ఉద్వేగంతో చెప్పారు. మొన్నే పులివెందులలో పొలికేక వినిపించా... ఇప్పుడు పుంనగూరులో గర్జిస్తున్నా... అధికార పార్టీకి పోలీసులు దాసోహం కావద్దు... ఇవాళ్టి సంఘటనలకు ఎస్పీ కూడా భాద్యుడే... విచారణ జరిపించి బాధ్యులను సస్పెండ్ చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.









వైసీపీ మూకల దాడిలో గాయపడ్డ తెదేపా కార్యకర్తలు





దాడికి సిద్ధమవుతున్న వైసీపీ మూకలు



## పాపాల పెద్దిరెడ్డీ..
## నీ పాపాలు పండే రోజు దగ్గరపడింది:

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అమరావతి: పాపాల పెద్దిరెడ్డి పాపాలు పండే రోజు దగ్గర పడిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. జెడ్ ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్షనేత చంద్రబాబు పర్యటనని అడ్డుకునేందుకు దాడులకి బరి తెగించారంటే, ఎంత అభద్రతలో ఉన్నారో అర్థం అవుతోందని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు. వైకాపా గూండాలు రెచ్చిపోతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడం రాజారెడ్డి రాజ్యాంగమే. టీడీపీ సభపైకి వచ్చి వైకాపా అల్లరి మూకలు రాళ్లు రువ్వుతుంటే, పోలీసులు టీడీపీ కార్యకర్తలపైనే లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు. పుంగనూరులో ప్రజాస్వామ్యంపై వైకాపా చేసిన దాడి ఇది. మా కార్యకర్తలు చిందించిన నెత్తురుపై ఒట్టేసి చెబుతున్నా. పెద్దిరెడ్డీ నువ్వు చేసిన పాపాలన్నింటికీ కుమిలి కుమిలి ఏడ్చే రోజు తెస్తామని లోకేష్ హెచ్చరించారు.

## తాడేపల్లి పెద్దల ఆదేశాలతోనే టీడీపీ కార్యకర్తలపై దాడులు
## చంద్రబాబు పర్యటనలతో జగన్‌రెడ్డిలో వణుకు

### - ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్రంలో ప్రతి పక్ష నేత చంద్రబాబు పర్యటన లకు ప్రజలు వేలాదిగా తరలి వస్తుండటంతో.. వారిని భయ భ్రాంతులకు గురిచేసేలా జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతల పర్యటన లను చూసి ఎందుకు భయపడు తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో అచ్చె న్నాయుడు ప్రశ్నించారు. అన్నమయ్య జిల్లా కుర బలకోట మండలం అంగళ్లు గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈదాడిలో ఇద్దరు టీడీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. తాడేపల్లి పెద్దల ఆదేశాలతోనే తంబళ్లపల్లిలో దాడులకు తెగబడ్డారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.35వేల కోట్లు దోపిడీ చేశారు. దీనిపై చర్చను పక్కదారి పట్టించేందుకే దాడులకు తెగబడుతున్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి స్వాగతం పలకడానికి వెళ్తున్న పార్టీ కార్యకర్తలపై వైసీపీ మూకలు దాడికి తెగబడటం పిరికిపంద చర్య. పోలీసుల సమక్షంలోనే వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా చోద్యం చూస్తుండటం అప్రజాస్వామిక పాలనకు నిదర్శ నం. జగన్‌రెడ్డిని ఓటమి భయం వెంటాడుతోంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పబ్బం గడుపుకోవాలనే జగన్‌రెడ్డి ఆశలు నెరవేరవని గుర్తించాలి. శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు చేతులెత్తేశారు. వైసీపీ నేతలు, కార్యకర్తలను అదుపుచేయాలి. ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?

### - మండిపడ్డ యనమల



అమరావతి: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదన్న విషయం పుంగనూరు సంఘటన ద్వారా మరోసారి బట్టబయలు అయిందని శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి వాస్తవాలు చెబితే వైసీపీ నేతలు జీర్ణించుకోలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. భద్రత కల్పించాల్సిన పోలీసులే వైసీపీ నేతలకు మద్దతు పలకడం దుర్మార్గం. ప్రతిపక్ష నేతకు రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదా. వెంటనే మంత్రి పెద్దిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులుపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో యనమల డిమాండ్ చేశారు.

# కుక్క కాటుకు చెప్పు దెబ్బ

## అమరావతి దళిత బహుజనుల్ని పెత్తందార్లనడానికి సిగ్గులేదా?

- సెంటు పట్టా భూములకు చట్ట ప్రకారం ప్రభుత్వం
మూడొందల కోట్లు సీఆర్డీయేకు జమ చేయకపోతే
కేసు కోర్టులో నిలవదని స్పష్టంగా జగన్ రెడ్డికి తెలుసు
అమరావతిలో ఇళ్లు కట్టి ఇవ్వాలనే చిత్తశుద్ధి ఉండి ఉంటే
సీఆర్డీఏకి మూడొందల కోట్లు ఎందుకు జమ చేయలేదు?
కేవలం మూడొందల కోట్లు జమచేయలేని సీ.ఎం
యాభై వేల ఇళ్ల నిర్మాణానికి రెండు వేల కోట్లు ఇవ్వగలడా?

- ఇరవై అరు జిల్లాల్లో ఇచ్చిన ముప్పై లక్షల సెంటు పట్టాల్లో
నాలుగున్నరేళ్లు నిండినా నలభై వేల ఇళ్లు కూడా నిర్మించలేని సీఎం
ఒక్క అమరావతిలోనే కేవలం అరు నెలల్లోనే
యాభై వేల ఇళ్లు నిర్మిస్తాననడం ఆశపెట్టి పేదల్ని మోసం చేయడమే
చెల్లని సెంటు పట్టా చేతుల్లో పెట్టి
నిర్మించలేని ఇళ్లు నిర్మిస్తానని ఆశపెట్టి
పేదల ఆశల్ని నీచ రాజకీయానికి బలిపెట్టడం కాదా?
పేదల ఆశలతో జగన్నాటకాలెందుకు?
తానేదో పేదల్ని ఉద్ధరించడానికి పనిచేస్తుంటే
పెత్తందార్లు అడ్డుకుంటున్నారనే విద్వేష రాజకీయం కోసం కాదా?
రాజధాని కోసం భూములు త్యాగం చేసి రోడ్లపాలైన
అమరావతి దళిత బహుజనుల్ని పెత్తందార్లనడానికి సిగ్గులేదా?

- పేదల్ని ఉద్ధరించే చిత్తశుద్ధే జగన్‌రెడ్డికి ఉండి ఉంటే
తాడేపల్లి ప్యాలెస్ పక్కనున్న నాలుగొందల పేదల ఇళ్లను
నిలువునా, నిర్దాక్షిణ్యంగా కూలగొట్టించారెందుకు?
ఇళ్లు కోల్పోయిన పేదల్ని అమరావతికి దూరంగా తరిమేశారెందుకు?
తాడేపల్లి ప్యాలెస్ పక్కన తొలగించిన పేదలకు అమరావతిలో ఎందుకివ్వలేదు?
బయట వైకాపావారికి పేదల ముసుగేసి అమరావతిపై బలవంతంగా రుద్దడమేమిటి?
ముప్పై లక్షల సెంటు పట్టాల్లో ప్రభుత్వమే గృహాలు ఎందుకు నిర్మించలేదు?
ఇళ్లు కట్టుకోకపోతే పట్టాలు రద్దుచేస్తామని బెదిరించి పేదల్నిఅప్పులపాలు చేయలేదా?
స్థానిక పేదల కోసం అమరావతిలో నిర్మించిన ఐదు వేల టిడ్కో ఇళ్లను
నాలుగున్నరేళ్లు దాటినా ఎందుకు వారికి అప్పగించలేదు?

- పేదల ఇళ్ల నిర్మాణం కోసం చంద్రన్న ప్రభుత్వం
అర్-3 జోన్ ఏర్పాటుకై చేసింది చట్టం
అక్కడ పేదలకు ఇళ్లు నిర్మించడం చట్టసమ్మతం
స్థానిక పేదలకు కూడా ఉండేది కాదు అభ్యంతరం
దుష్ట రాజకీయ లబ్దే జగన్‌రెడ్డి లక్ష్యం
ఐటీ జోన్ ను చెడగొట్టి అర్ - 5 జోన్ సృష్టి అరిష్టం
ఐటీ లేకుంటే పేదల బిడ్డలకు పెద్ద ఉద్యోగాలు శూన్యం
పేదల బిడ్డలకు జగన్‌రెడ్డి చేస్తున్నది విద్రోహం

# చంద్రబాబు, లోకేశ్ భద్రతపై స్పందించిన కేంద్రం

- **ఎంపీ కనకమేడల ఫిర్యాదుకు కేంద్ర హోంశాఖ స్పందన**
- **నివేదిక సమర్పించాలని ఏపీ ప్రభుత్వానికి లేఖ**

అమరావతి: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు కల్పిస్తున్న భద్రతపై నివేదిక ఇవ్వాలంటూ ఏపీ సర్కారును కేంద్ర హోంశాఖ కోరింది. టీడీపీ అగ్రనేతలు చంద్రబాబు, లోకేశ్‌ల పర్యటనల్లో తరచుగా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడం పట్ల కేంద్రం దృష్టి సారించింది. ముఖ్యంగా, జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న చంద్రబాబు పర్యటనల్లో దాడులు చోటుచేసుకోవడం పట్ల స్పందించింది. చంద్రబాబు, లోకేశ్ పర్యటనల్లో దాడుల ఘటనలు చోటుచేసుకోవడం పట్ల టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ చేసిన ఫిర్యాదుకు కేంద్ర హోంశాఖ స్పందించింది. తమ పార్టీ అగ్రనేతలకు భద్రత కల్పించడంలో వైసీపీ సర్కారు విఫలమైందని కనకమేడల తన ఫిర్యాదులో ఆరోపించారు. గత సంవత్సరం నవంబరులో చంద్రబాబు రోడ్ షోలో రాళ్ల దాడి ఘటనపై వివరాలు అందజేయాలని ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర హోంశాఖ అదేశించింది. చంద్రబాబు, లోకేశ్ పర్యటనలకు తగిన భద్రత కల్పించాలని ఏపీ డీజీపీకి, సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గత జులై 27వ తేదీన ఏపీ ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ లేఖ రాసినట్లు తెలిసింది.



## శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం: పురందేశ్వరి



పుంగనూరులో తెలుగుదేశం అధినేత పర్యటనలో జరిగిన ఘటనను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఖండించారు. ప్రతిపక్ష నేత పర్యటనలో జరిగిన సంఘటన శోచనీయం అని వ్యా ఖ్యానించారు. శాంతి భద్రతలు పరిరక్షణలో ప్రభుత్వ వైఫల్యానికి ఈ సంఘటన సాక్షిగా పేర్కొనవచ్చని అన్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం పని చేయాలని పురందేశ్వరి హితవు పలికారు.

## రాష్ట్రంలో దిగజారుతున్న శాంతి భద్రతలు: నందమూరి బాలకృష్ణ



ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడి పర్యటనలను చూసి జగన్‌రెడ్డి భయపడుతున్నారని, ప్రాజెక్టుల విధ్వంసం, పోరుబాట సక్సెస్ అవ్వడంతో అది భరించలేని వైసీపీ శ్రేణులు.. టీడీపీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని హిందూపురం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. పుంగనూరు ఘటనను ఆయన ఖండించారు. పోలీసులు రాళ్ల దాడి చేస్తున్న వైసీపీ మూకలను నియంత్రించకుండా టీడీపీ కార్యకర్తలర్త పై లాఠీఛార్జీ చేయడం దుర్మార్గమని.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, వైసీపీ ప్రభుత్వ అరాచకాన్ని ప్రశ్నిస్తున్న వారిపై దాడులు చేయ డం బాధాకరమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకు దిగజారి పోతున్నాయని ఈ విషయంలో గవర్నర్ స్పందించాలని బాలకృష్ణ కోరారు.



పుంగనూరు ఘటనను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి. ప్రతిపక్షం గొంతు నొక్కేలా వైసీపీ సర్కార్ వైఖరి. - చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు వైసీపీ దాడులు. అధికార పార్టీ హింసా ప్రవృత్తిని తెలియజేస్తోంది.
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



చంద్రబాబు కాన్వాయ్‌పై దాడిని ఖండిస్తున్నాం. వాహనాలను అడ్డుపెట్టి పర్యటనను అడ్డుకోవడం దారుణం. పోలీసుల దుందుడుకు చర్యలను ఖండిస్తున్నాం. జగన్ పాలనలో విపక్షాలపై దాడులు నిత్యకృత్యమయ్యాయి. దాడులకు బాధ్యులను తక్షణమే అరెస్టు చేయాలి.
- సీపీఐ రామకృష్ణ




**శ్రీ కృష్ణ పాండవీయం**

1966 జనవరి 13న విడుదలైన శ్రీ కృష్ణ పాండవీయం చిత్రం ద్వారా "దర్శకునిగా" వెండితెరపై మొదటిసారిగా అన్న ఎన్.టి.ఆర్ పేరు ప్రచురితమైనది.

- టి.డి.జనార్దన్

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర వివరాలు
ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 2313.5 కి.మీ.
175వరోజు (5-8-2023)యువగళం వివరాలు
ఉదయం
**8.00** - వనికుంట శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
**8.20** - వనికుంటలో స్థానికులతో సమావేశం.
**9.50** - ఈపూరులో స్థానికులతో మాటామంతీ.
**10.50** - కుంచనపల్లిలో స్థానికులతో సమావేశం.
**12.20** - బొమ్మరాజుపల్లిలో స్థానికులతో సమావేశం.
**12.30** - బొమ్మరాజుపల్లి శివార్లలో భోజన విరామం.
**2.00** - బొమ్మరాజుపల్లిలో సుగాలీ సామాజికవర్గీయులతో ముఖాముఖి.
సాయంత్రం
**4.00** - బొమ్మరాజుపల్లి శివార్ల నుంచి పాదయాత్ర కొనసాగింపు.
**8.00** - జయంతిరామపురం విడిది కేంద్రంలో బస.

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**విదేశీ విద్య-2016**

4,528 మంది దిగువ, మధ్యతరగతి విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించిన మొదటి ముఖ్యమంత్రి మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

## బీసీ సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

184 99%హామీల అమలు అంటే ఇదేనా?




నేడు దశాబ్దాల నుంచి బీసీలు ప్రాతినిథ్యం వహిస్తున్న రాజంపేట పార్లమెంటు, తిరుపతి అసెంబ్లీ వంటి స్థానాలు కూడా సొంత వర్గానికే

**బీసీలే బ్యాక్‌బోన్ అంటూ బీసీల వెన్నువిరుస్తున్న జగన్**

# అహంకారంతో ఎగిరిపడుతున్న పెద్దిరెడ్డి

## వచ్చే ఎన్నికల్లో ఎలా గెలుస్తాడో చూస్తానన్న చంద్రబాబు



- వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు
- దాడికి వచ్చినవాళ్లను వదిలేసి టీడీపీ వాళ్లపై లాఠీఛార్జి చేశారు
- పూతలపట్టు సభకు భారీగా తరలివచ్చిన జనం

పూతలపట్టు: మూడు జిల్లాల్లో తన పర్యటనలో ఎవరూ ఎక్కడా అడ్డురాలేదు.. కానీ తాను పుట్టిన ఈ జిల్లాలో ఒక ఉన్మాది తనకు అడ్డుపడ్డాడని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. సాగు నీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లాకు వచ్చిన చంద్రబాబు శుక్రవారం రాత్రి పూతలపట్టులో జరిగిన సభలో ప్రసంగించారు. పూతలపట్టులో అఖండ స్వాగతం పలికిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నాలుగు రోజులుగా తన పర్యటనలో అడుగడుగునా ప్రజల నుంచి అద్భుత స్పందన వస్తోందన్నారు.

ప్రజా జీవితాన్ని అపహాస్యం చేస్తున్న ఒక అహంకారి చిత్తూరు జిల్లాలో తనను అడ్డుకునే ప్రయత్నం చేశాడన్నారు. నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి వాళ్లను చాలా మందిని చూశాను. దోచుకున్న డబ్బు ఉందని పెద్దిరెడ్డి అహంకారంతో ఎగిరిపడుతున్నాడు. అధికారం ఇచ్చింది ప్రజలకు సేవ చేయడానికి... దోచుకోవడానికి కాదు. వైసీపీకి ఇచ్చిన ఒక చాన్స్... ఆఖరి చాన్స్ అవుతుంది... ఆ పార్టీకి ఇదేచివరి ఎన్నికలని చంద్రబాబు ఉద్ఘాటించారు. నిన్న పులివెందుల వెళితే వై నాట్ పులిందుల అనే స్లోగన్ వినిపించింది. నేను ఇక్కడే పుట్టా...ఇక్కడే రాజకీయం చేశా.... నా అనుభవాన్ని ఎప్పుడూ మరిచిపోలేను. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం చేసిన తప్పులపై యుద్ధాన్ని ప్రకటించానని చంద్రబాబు చెప్పారు. హంద్రీ నీవాకు ఫౌండేషన్ వేసింది అన్న ఎన్టీఆర్. రాబోయే రోజుల్లో ఈ ఐదు మండలాలకు హంద్రీ నీవా నుంచి నీరు ఇచ్చే బాధ్యత తనదేనన్నారు. టీడీపీ హయాంలోనే హంద్రీ నీవా పనులు జరిగాయన్నారు.

### వైసీపీ నేతలకు కాళ్ల కింద భూమి కంపిస్తోంది

వైసీపీ నేతలకు మన పర్యటనతో కాళ్ల కింద భూమి కంపిస్తోందని చంద్రబాబు అన్నారు. నేను అంగళ్లు గ్రామానికి వస్తే నన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. మన వాళ్లు తరిమితే వాళ్లు పారిపోయారు. అక్కడ నుంచి పుంగనూరు వస్తే గొడవలు చేశారు. అడ్డుపడే ప్రయత్నం చేశారు. రౌడీ మూకలను అడ్డు పెట్టుకుని పెద్దిరెడ్డి మాపై దాడి చేసే ప్రయత్నం చేశాడు. సిగ్గు లేకుండా మళ్లీ చిత్తూరు బంద్ అని పిలుపునిచ్చారు. బుద్ధి ఉన్నవాళ్లు అయితే వాళ్లే దాడిచేసి.. వాళ్లే బందుకు పిలుపునిస్తారా? దొంగే దొంగ అన్నట్లు వైసీపీ వాళ్లు బంద్‌కు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్ననే పోస్టింగ్‌లోకి వచ్చిన ఎస్పీ పెద్దిరెడ్డికి ఊడిగం చేస్తున్నారన్నారు. ఇలాంటి ఎస్పీలను వందల మందిని చూశానన్నారు. నేను పర్యటనలకు వచ్చినప్పుడు వైసీపీ వాళ్లు రోడ్డుమీదకు రాకుండా ఎందుకు నివారించలేదని ప్రశ్నించారు. వైసీపీ వాళ్లు అడ్డుకుంటానికి వస్తే ఎందుకు కట్టడి చేయలేదు.దీంతో మన వాళ్లు కూడా రోడ్డుమీదకు వచ్చారు. అలాంటి సమయంలో ఇద్దరినీ పంపేయాల్సి ఉంటే.. మన వాళ్లపైనే ఎస్పీ లాఠీచార్జ్ చేయించారు. మనం మీటింగ్ పెట్టుకున్న దగ్గరకు వైసీపీ వాళ్లు రావడం న్యాయమా.. ఎస్పీ నాపై దాడి చేయించాలి అనుకుంటున్నావా.. చంపాలి అనుకుంటున్నావా.. సజ్జల రామకృష్ణారెడ్డి రాసి ఇచ్చింది... చదివేస్తారా అని మండిపడ్డారు.

### ఎన్‌ఎస్జీ భద్రత లేకుంటే నాపైనా గొడ్డలి వేటు వేసేవాళ్లేమో..

నాకు కేంద్రం ఇచ్చిన ఎన్‌ఎస్జీ భద్రత ఉంది. వాళ్లు లేకపోతే నాపైనా గొడ్డలి వేటు వేసేవాళ్లు ఏమోనని చంద్రబాబు అన్నారు. ఈ సారి పుంగనూరులో పెద్దిరెడ్డి ఎలా గెలుస్తాడో చూస్తాను. నన్ను కట్టడి చేయడం సైకో వల్ల కాదు. నీ వల్ల కాదు. కొదమసింహంగా తయారు అవుతా. బొబ్బిలి పులి అవుతా. మీరు కర్ర తీసుకు వస్తే నేను కర్రతోనే సమాధానం చెపుతా. కావాలంటే ముహూర్తం పెట్టండి..... ఎవరు ఏంటో చూసుకుందాం. టీడీపీ కుటుంబ సభ్యులకు భయం అనేది లేదు. నేనే వారిని తొందరపడొద్దు అని చెపుతూ ఉంటా. ఈ రోజు దాడులు చేసిన నాయకులు, రౌడీలు రేపు ఎక్కడ ఉన్నా పట్టుకువస్తా. ఇసుక, మద్యం,గనులు, కాంట్రాక్టులు...అన్నీ పెద్దిరెడ్డికే కావాలి. హంద్రీనీవాకు చుక్క నీరు తేలేదు. రూ.5,036 కోట్లతో పనులు అని దోచుకున్నారు. అవులపల్లిలో రైతులకు పరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టు కడతాడంట. రైతుల జోలికి వస్తే తాటతీస్తా. రైతుల భూమికి పరిహారం ఇవ్వకుండా ఎలా ప్రాజెక్టు కడతావు. ప్రాజెక్టు కట్టాలి అంటే ఒక పద్ధతి ఉంటుంది. నిబంధనలు ఉంటాయి. పెద్దిరెడ్డి చేసిన తప్పుడు పనికి.... అవులపల్లి కాంట్రాక్టర్ పై రూ. 100 కోట్లు జరిమానా వేశారు. ఆ సొమ్ము ఎవడు కడతాడు... మీ అబ్బ సొమ్ము కడతావా? రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా బాదుడే బాదుడు.. అన్నింటిపై బాదుడే. మందు బాబుల అలవాటు ఇప్పుడువారికి శాపం అయింది. జగన్ రెడ్డికి, పెద్దిరెడ్డికి మందుబాబుల బలహీనత అర్థం అయింది. అందుకే నాసిరకం మందు ఇస్తున్నాడు. రేట్లు పెంచి దోచుకుంటున్నాడు. మద్యాన్ని నేను సమర్థించను కానీ... మగవాళ్లు సంపాదించే డబ్బులో 80శాతం దానికే పోతుంది. అందుకే టీడీపీ వచ్చిన తరువాత నాణ్యమైన మద్యం ఇస్తాం, రేట్లు కూడా తగ్గిస్తాను.

### అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు తగ్గిస్తాను

కరెంట్ చార్జీలు, ఇంటిపన్నులు, చెత్త పన్నులు మనం ఉన్నప్పుడు పెరిగాయా... మరి ఇప్పుడు ఎందుకు పెరిగాయని చంద్రబాబు ప్రశ్నించారు. రైతులు ఎక్కువ పంపుసెట్లు వాడే జిల్లా చిత్తూరు జిల్లా. అ రైతుల మోటార్లకు జగన్ మీటర్లు పెడుతున్నాడు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కరెంట్ చార్జీలు తగ్గిస్తాను. సోలార్, వాటర్, గాలి ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అ ఉత్పత్తి ద్వారా విద్యుత్ ధరలు పెంచకుండా చేయవచ్చు. హైదరాబాద్‌లో ఇప్పుడు ఎకరం రూ. 100 కోట్లు. దీనికి కారణం ఎవరు...నాడు మనం చేసిన అభివృద్ధి. అక్కడ హైదరాబాద్ ను అభివృద్ధి చేసినట్లు...మన రాష్ట్రంలో అమరావతిని అభివృద్ధి చేద్దాము అనుకున్నాను. ఆ రాజధాని పూర్తి అయ్యి ఉంటే ఎంత సంపద వచ్చేది. తిక్కలోడు జగన్ వల్ల రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. నేను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాను. మా నాన్న బెల్లం పండించేవారు. ఆ డబ్బుతోనే నేను చదువుకున్నా... కాలేజీ నుంచి రాజకీయాలు చేశాను. నాకు రైతు కష్టాలు తెలుసు.... అవసరాలు తెలుసు. రైతుల భాగస్వామ్యంతో అమరావతిని తలపెట్టాను. అయితే జగన్ దాన్ని నాశనం చేశాడు. హైదరాబాద్‌లో భూమి అమ్మి రైతు రుణమాఫీ చేసే అవకాశం ఏర్పడింది. ఏపీలో మాత్రం జగన్ రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశాడు. జగన్ వచ్చిన తరువాత ఒక్క రోడ్డువేయలేదు. ఒక్క పనిచేయలేదు. యువతకు ఒక్క ఉద్యోగం లేదు.... ఒక్క డీఎస్సీ లేదు.... ఒక్క పెట్టుబడి రాలేదు. చిత్తూరు లో అమర రాజా లాంటి సంస్థను ఇబ్బంది పెట్టాడు ఈ జగన్. దీంతో వాళ్ళు తెలంగాణకు వెళ్లి పోయారు. ఈ సారి తెలుగు దేశం పార్టీని గెలిపించండి... తెలుగు జాతిని అగ్రజాతిగా చేసే బాధ్యత తీసుకుంటాం. రైతును రాజును చేస్తాను....అన్నదాత పేరుతో ఏడాదికి రూ.20 వేలు ఇస్తాను. ఆడబిడ్డల కోసం మహాశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తాను. ఎన్టీఆర్.. ఆడ పిల్లలకు ఆస్తి హక్కు ఇచ్చాడు. నా ప్రయత్నాన్ని... సంకల్పాన్ని ఎవరూ దెబ్బతీయలేదు. నా ఆలోచన ఒకటే రాష్ట్రం నష్టపోయింది. పోలీసులకు రావాల్సిన అలవెన్స్‌లు అన్ని జగన్ నిలిపివేశారు. టీడీపీ వచ్చాక అన్నీ చెల్లిస్తాం. పూతలపట్టులో వచ్చే ఎన్నికల్లో మురళిని గెలిపించాలని పిలుపు ఇచ్చారు.






# పెద్దిరెడ్డి ప్రోద్బలంతోనే చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి

- పోలీసుల వైఫల్యంతోనే వైసీపీ మూకలు రెచ్చిపోయారు
- టీడీపీ అధినేతకు బందోబస్తులో పదేపదే అదే నిర్లక్ష్యం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి వర్ల రామయ్య లేఖ



అమరావతి: రాష్ట్రంలో శాంతి, భద్రతలు వైసీపీ నేతల దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడి ఉన్నాయనే విషయం మరోసారి రుజువయిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్లులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి కాన్వాయ్‌పై జరిగిన దాడే ఇందుకు నిదర్శనమన్నారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు కాన్వాయ్‌పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్బలంతోనే వైసీపీ గూండాలు దాడులకు తెగబడ్డారని శుక్రవారం రాష్ట్ర డీజీపీకి రాసిన లేఖలో వర్ల రామయ్య ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు ఉద్దేశించిన చంద్రబాబు పర్యటన గురించి పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినా తగిన బందోబస్తు కల్పించటంలో విఫలమయ్యారన్నారు. వైసీపీ గూండాల రాళ్ల దాడిలో తమ పార్టీ కార్యకర్తలు పలువురికి రక్త గాయాలయ్యాయన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవాలనే కుట్రతోనే మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలతో టీడీపీ ఫ్లెక్సీలను, బ్యానర్లను చించేసి వైసీపీ మూకలు రెచ్చగొట్టే చర్యలకు దిగారన్నారు. అంగళ్లు నుండి చంద్రబాబు కాన్వాయ్ వెళ్లిపోయిన తరువాత కూడా వైసీపీ గూండాలు దాడులకు తెగబడి టీడీపీ కార్యకర్తలకు చెందిన కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసం చేశారన్నారు. చంద్రబాబు పర్యటనలకు తగు బందోబస్తు కల్పించాలని పదేపదే పోలీసులను కోరుతున్నప్పటికీ తగు చర్యలు ఉండటం లేదన్నారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే గతంలో చంద్రబాబు నందిగామ, యర్రగొండపాలెం పర్యటనల్లో కూడా వైసీపీ మూకలు దాడులకు పాల్పడ్డాయని రామయ్య గుర్తు చేశారు. అంగళ్లులో బందోబస్తులో విఫలమైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవటంతో పాటు, దాడులకు కుట్ర పన్నిన మంత్రి పెద్దిరెడ్డిని, దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను తక్షణం అరెస్టు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. చంద్రబాబు మిగిలిన పర్యటనకైనా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. లేఖతో పాటు ఈ ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్, గాయాలపాలైన టీడీపీ కార్యకర్తల ఫోటోలను డీజీపీకి పంపించినట్లు వర్ల రామయ్య తెలిపారు.

# చర్యకు ప్రతి చర్య ఉంటుంది గుర్తుంచుకో

### పెద్దిరెడ్డికి టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ హెచ్చరిక



అమరావతి: పుంగనూరులో చంద్రబాబు పర్యటనతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలో భయం కనబడుతోందని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు. అధికార బలంతో అరాచకం సృష్టిస్తే ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. పుంగునూరు ఏమైనా పెద్దిరెడ్డి తాత జాగీరా అని ప్రశ్నించారు. పుంగనూరులో జరిగిన వైసీపీ కార్యకర్తల రాళ్లదాడి, పోలీసుల ఓవర్ యాక్షన్‌పై ఆమె మండిపడ్డారు. మిస్టర్ పెద్దిరెడ్డీ.. నువ్వు చేసిన ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది అని గుర్తుంచుకో అని పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. పుంగనూరు ఘటనను ఖండిస్తూ ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యవాదిగా దేశంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు అందరికీ ఉంటుందన్నారు. పుంగనూరుకు పట్టిన అతిపెద్ద శని రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరును అరాచకాలకు అడ్డాగా మార్చేశారని అన్నారు. చంద్రబాబు పర్యటన అడ్డుకోవడంతో పెద్దిరెడ్డిలో ఓటమి భయం కనిపిస్తోంది. నాలుగేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకున్న పెద్దిరెడ్డి అరాచకాలు బయటపడతాయని అకృత్యాలకు తెగించారు. లారీలు అడ్డు పెట్టి అడ్డుకోడానికి సిగ్గుండాలి. రాష్ట్రంలో జగన్ రెడ్డి ముఠా ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేస్తోంది. చట్టాన్ని న్యాయాన్ని ప్రజా హక్కుల్ని హరిస్తామంటే చూస్తూ ఊరుకోం. పెద్దిరెడ్డికి వయసు వచ్చినా బుర్ర లేకుండా పోయింది. పోలీసులు ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం నేర్చుకోవాలి. వైసీపీ అరాచకాలకు వంతపడితే చట్టాల నుండి తప్పించుకోలేరు. పులివెందుల సభతో జగన్ రెడ్డికి రెండ్రోజులుగా నిద్ర లేదు. అందుకే తిక్క తిక్క నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారని అనురాధ విమర్శించారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతర

### - టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు



అమరావతి: రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతరేశారని, చట్టబద్ధ పాలన అసలే మాత్రం లేదని పుంగనూరు ఘటనలతో తేలిపోయిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు. ప్రజలు తమను రాష్ట్రంనుంచి తరిమికొట్టడానికి సిద్ధమయ్యారన్న అక్కసు, ద్వేషంతోనే ముఖ్యమంత్రి, మంత్రులు రెచ్చిపోతున్నారన్నారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆనంద్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో టీడీపీ అధినేత చంద్రబాబు సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం కావటంతో జీర్ణించుకోలేని వైసీపీ నేతలు, మంత్రులు, ముఖ్యమంత్రి నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ, పుంగనూరులో చంద్రబాబు కార్యక్రమాలపైకి వైసీపీ శ్రేణుల్ని ఉసిగొల్పారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, జడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తిపై దాడికి తెగబడితే పోలీసు అధికారులు చోద్యం చూస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు వెళ్లే మార్గంలో వైసీపీ కార్యకర్తలు లారీలు, ట్రక్కులు అడ్డుపెడితే, వాటిని తొలగించిన టీడీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని ఏమనాలని ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కార్యకర్తలు, పోలీసులు కలిసి మా పార్టీ కార్యకర్తల తలలు పగలగొట్టారు...వారిపైకి టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీలతో చావగొట్టారు. తెలుగుదేశం కార్యకర్తలు చేసిన తప్పేమిటో పోలీసులు చెప్పాలి.. మాజీ ముఖ్యమంత్రికి రక్షణ కల్పించాల్సిన పోలీసులు, పెద్దిరెడ్డి గంజాయి బ్యాచ్‌తో కుమ్మక్కై టీడీపీ కార్యకర్తల్ని చావగొడతారా.. రాష్ట్రానికి డీజీపీ ఉన్నారా.. డీజీపీ కార్యాలయం పేరు తీసేసి వైసీపీ కార్యాలయం అని పెట్టుకోండి. పుంగనూరులో జరిగిన ఘటనపై మాట్లాడటానికి ఎన్నిసార్లు ఫోన్లు చేసినా డీజీపీ కార్యాలయంలో ఎవరూ స్పందించ లేదన్నారు. పుంగనూరులో జరిగిన అప్రజాస్వామిక ఘటనను గవర్నర్ దృష్టికి తీసుకెళ్తామని ఆనందబాబు చెప్పారు. పుంగనూరు ఘటనపై సజ్జల రామకృష్ణారెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. టీడీపీ కార్యకర్తల తలలు పగిలి, కాళ్లుచేతులూ విరిగితే.. వారే కావాలని చేశారనడం సజ్జల లాంటి సంస్కారహీనులకే చెల్లింది. వైసీపీ కార్యకర్తలతో కలిసి పోలీసులు టీడీపీ కార్యకర్తల్ని కొడుతుంటే సజ్జలకు కనిపించలేదా? ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంతో పాటు, పులివెందుల నుంచి సైతం ప్రజలు జగన్ రెడ్డిని తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# పుంగనూరు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

### దాడిని ఖండించిన ఎమ్మెల్యే ఏలూరి



పుంగనూరులో టీడీపీ శ్రేణులపై వైసీపీ రాళ్ల దాడి ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పుంగనూరులో మాజీ ముఖ్యమంత్రి అధినేత చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం, టిడిపి శ్రేణులపై వైసిపి కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. టిడిపి శ్రేణులపై వైసీపీ దాడులకు తెగబడుతున్నా.. పోలీసులు నిరోధించకపోవడం దారుణం అన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వదిలి టిడిపి శ్రేణులపై లాఠీ ఛార్జ్ చేయడం అధికారం పార్టీకి వత్తాసు పలకడానికి నిదర్శనం అన్నారు. దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటు అన్నారు. దాడికి పాల్పడిన వైసిపి అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. పుంగనూరు ఘటనపై విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని ఎమ్మెల్యే ఏలూరి డిమాండ్ చేశారు.

## వరదల్లో మునిగి బాధలు పడుతున్నారా...?

# నేను తీరిగ్గా వస్తాలే - ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి

తన తాడేపల్లి రాజప్రాసాదాన్ని వీడి బయటకు వెళ్లడానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇష్టపడరని ఆయన నాలుగేళ్ల పాలనలో పలుమార్లు నిర్ధారణ అయ్యింది. ప్రజల్లో నిత్యం ఉండవలిసిన ముఖ్యమంత్రి మొక్కుబడి సమీక్షలతో కాలం వెళ్లబుచ్చడాన్ని రాష్ట్ర ప్రజానీకం గమనిస్తూ వచ్చారు. తప్పనిసరై బటన్ నొక్కుడు పేరుతో అప్పుడప్పుడూ అధికార పర్యటనలు చేసే జగన్‌రెడ్డి.. అప్పుడు కూడా పరదాల మాటున, కర్ఫ్యూ వాతావరణంలో, పోలీసుల వలయంలో మొక్కుబడిగా బయటకు రావడం గమనించి ప్రజలు నివ్వెరపోతున్నారు.

ఆ విధంగా ప్రజలతో మమేకమవడానికి సుతరామూ ఇష్టపడని జగన్‌రెడ్డి వర్షాలు, వరదలు వచ్చి ప్రజలు నానా ఇక్కట్లు పడుతుంటే ముఖ్యమంత్రి అనుసరించవలిసిన విధానం కోసం 'జగన్ రిలీఫ్ కోడ్' ప్రతిపాదించారు. అదేమిటంటే... వరద ముప్పు తగ్గి, బాధితులందరూ వారి వారి ఇళ్లకు పోయిన తర్వాత అయనొచ్చి నింపాదిగా పరామర్శిస్తారట!

మూడు వారాలుగా రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో భారీవర్షాలు, వరదల వల్ల వేలాది మంది నిరాశ్రయులై పునరావాస కేంద్రాల్లో అందీ అందని సాయంతో బిక్కుబిక్కుమంటూ బతుకుతూ ఉంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాత్రం తాడేపల్లి ప్యాలెస్‌లో విలాసంగా గడుపుతూ.. వీలైనప్పుడల్లా 'పబ్జీ' ఆడుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. అనేక రోజుల తర్వాత గురువారం నాడు కొన్ని బాధిత జిల్లాల కలెక్టర్లతో తూతూమంత్రంగా వీడియో సమావేశం నిర్వహించి, జగన్ రిలీఫ్ కోడ్ రూపురేఖలను ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏమని సెలవిచ్చారంటే.. నేనంటూ వస్తే అధికార యంత్రాంగం చేపట్టే సహాయకచర్యలకు అటంకం కలుగుతుంది.. కనుక విపత్తులు ఏర్పడినప్పుడు నేను వెంటనే తాడేపల్లి ప్యాలెస్ వీడి బయటకు రావడం మంచిది కాదు.. అంతా అయ్యాక బాధితులంతా తమతమ ఇళ్లకు చేరుకున్నాక నేను తీరిగ్గా వచ్చి పరామర్శిస్తాను... ఇదే ఉత్తమమార్గం.. నన్ను అన్యథా భావించవద్దు.



ప్రజలు విపత్కర సమయాల్లో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ సమయంలో బాధిత ప్రాంతాలను సందర్శించి, జరిగిన నష్టాన్ని స్వయంగా చూసి, నష్టపోయిన వారిని పరామర్శించాలనే విషయంలో నిర్దిష్టమైన మార్గదర్శకాలు లేవు. అయినా గతంలో ముఖ్యమంత్రులు ఆపదలు వచ్చినప్పుడు వీలైన వెంటనే ఆ ప్రదేశాలకు వెళ్లడం సంప్రదాయం.

ముఖ్యంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అట్టి అపద సమయాల్లో వెంటనే ఆయా ప్రాంతాలకు వెళ్లి, పరిస్థితిని బట్టి కొన్ని రోజులపాటు అక్కడే మకాం వేసి బాధితులకు భరోసా ఇచ్చేవారు. తిత్లీ, హుద్ హుద్ వంటి విపత్కర సమయాల్లో బాధితులకు చంద్రబాబు అండగా నిలిచిన రీతిని రాష్ట్రప్రజలంతా గమనించి మెచ్చుకున్నారు.

అపదలు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి అయా ప్రాంతాలను దర్శించడం ప్రయోజనకరమా... కాదా? కుటుంబస్థాయిలోనైనా... రాష్ట్రస్థాయిలోనైనా ఆపదలు వచ్చినప్పుడు అండకోసం చూస్తారు. అట్టి అండ ఉందనే భావన కలిగినప్పుడు వారిలో భరోసా కలుగుతుంది. వీలైనంత వెంటనే ముఖ్యమంత్రి విపత్తుకు గురైన ప్రాంతాలను దర్శించవచ్చు అన్న అభిప్రాయం అధికార యంత్రాంగంలో నిరంతరం ఉంటే, నియమ నిబంధనల ప్రకారం వారు ఆపద సమయాల్లో చేపట్టవలసిన సహాయకచర్యలపై పూర్తి దృష్టి కేంద్రీకరిస్తారు. ముఖ్యమంత్రిగారు నింపాదిగా ఒక నెల తర్వాత వస్తారులే అనుకుంటే అధికార యంత్రాంగం కూడా తీరుబడిగా స్పందించే అవకాశముంది. దీని వలన బాధితులు నష్టపోతారు.

ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు విపత్తులు సంభవించినప్పుడు వీలైన వెంటనే అయా ప్రదేశాలకు వెళ్లి మీకు అండగా మేమున్నామంటూ భరోసా ఇవ్వడం, అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేయడం దేశవ్యాప్తంగా జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రూటే వేరు. నేను తీరిగ్గా వీలైనప్పుడు వస్తాలే.. మీ సాధక బాధకాలు అధికార యంత్రాంగానికి చెప్పుకోండి.. మీ అదృష్టం బాగుంటే వారేమైనా చేస్తారు.. లేకుంటే మీ కష్టాలు మీరు పడి వీలు కుదిరినప్పుడు క్యాంపులు వీడి మీ ఇళ్లకు మీరుపోండి.. ఇదే మంచి విధానమని ముఖ్యమంత్రి సెలవివ్వడం గమ నార్హం. ఇదే.. 'జగన్ రిలీఫ్ కోడ్'

## నిప్పులా బ్రతికే కుటుంబం మాది

# పరువు నష్టం కలిగిస్తే సహించేది లేదు: నారా లోకేష్



మంగళగిరి: తమ కుటుంబం పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్న వైసీపీ నేతలు, జగన్‌రెడ్డి మానస అక్రమ పత్రిక 'సాక్షి'పై న్యాయపోరాటం చేస్తున్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు నిన్న మంగళగిరి కోర్టులో అట్టి రెండు కేసుల్లో వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ...తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టనని హెచ్చరించారు. స్కిల్ డెవలప్మెంట్‌కి నిధులు మంజూరు చేయించి కుంభకోణానికి పాల్పడ్డానని తనపై నిరాధార ఆరోపణలు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్‌రెడ్డి, స్కిల్ స్కాంపై ఈడీ కొరడా అంటూ అభూతకల్పనలతో కథనం రాసి తన పరువు ప్రతిష్టలకి భంగం కలిగించిన సాక్షి దిన పత్రికపై మంగళగిరి అడిషినల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేసిన లోకేష్ న్యాయమూర్తి ఎదుట శుక్రవారం వాంగ్మూలం ఇచ్చారు.

### అరెస్ట్ చేయలేక నిత్యం ఆరోపణలు...

నియంత జగన్‌కి మూడు కోరికలున్నాయని... మొదటిది తల్లి, చెల్లిని గెంటేయడం అయిపోయిందని.. రెండోది రాజకీయ ఎదుగుదలకి అడ్డుగా ఉన్న బాబాయ్‌ని లేపేశాడని... ఇక మూడోది చంద్రబాబు గారిని, నన్ను ఏదో ఒక తప్పుడు కేసులోనైనా ఒక్క రోజైనా అరెస్ట్ చేయించడమని.. అది సాధ్యం కాలేదన్న అక్కసుతో నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని లోకేష్ వివరించారు.

జగన్‌లా నేను అవినీతి చేయలేదని, నీతిగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, మాపై వందల ఆరోపణలు చేసి ఏ ఒక్కటీ నిరూపించలేకపోయారని, ఇప్పటి వరకూ వైసీపీ చేసిన పింక్ డైమండ్ మాయం ఆరోపణ సహా, టీడీపీ ప్రభుత్వ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి, అమరావతి ఇన్ సైడర్ ట్రేడింగ్, ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్మెంట్ స్కాంలలో ఏ ఒక్కదాన్ని నిరూపించలేకపోయారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మా పిన్ని చనిపోతే నాపై వైసీపీ చాలా ఘోరమైన ఆరోపణలు చేసిందని, నా తల్లి, భార్య, కొడుకు దేవాన్ష్‌ని కూడా ట్రోల్ చేస్తున్నారని, నేను మంత్రిగా ఉన్నప్పుడు ఐటీ ఇన్సెంటివ్‌లు ఇచ్చానని, విశాఖ ఎయిర్ పోర్టులో రూ.25 లక్షల స్నాక్స్ తిన్నానని తప్పుడు రాతలు రాయించారని లోకేష్ వైసీపీ నేతల కుట్రలను వివరించారు. నాడు ఎన్టీఆర్ నుంచి నేడు నా దాకా మా కుటుంబంపై చేసిన ఏ ఆరోపణా నిరూపించలేకపోయారని, ఇది మా కుటుంబ నీతి-నిజాయితీకి నిదర్శనమని, భారతదేశంలోనే ప్రతి ఏటా ఆస్తులు ప్రకటించే ఏకైక కుటుంబం మాదని లోకేష్ స్పష్టం చేశారు.

### జగన్ ది జైల్ లైఫ్.. నాది కాలేజ్ లైఫ్...

జగన్ లా తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని తాను దోచుకోలేదని, ఉదయం అనుమతులు ఇచ్చి సాయంత్రం కంపెనీ అకౌంట్లలో కోట్లు డిపాజిట్ చేయించుకోలేదని,తప్పులు చేసి జగన్ లా 16నెలలు జైలుకెళ్లలేదని లోకేష్ వ్యాఖ్యానించారు.

జగన్ ది జైలు లైఫ్ అయితే, నాది కాలేజీ లైఫ్ అని.. జగన్ కు జైలు మేట్స్ ఉంటే, తనకు క్లాస్ మేట్స్ ఉన్నారని లోకేష్ ఎద్దేవాచేశారు.

నా కుటుంబం, తెలుగుదేశం పార్టీపై భారీ ఎత్తున విషప్రచారం చేస్తూ, నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి అన్ని మార్గాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అంటూ... తప్పులు చేయను.. తప్పుడు ప్రచారం చేసే ఎవ్వరినీ వదిలిపెట్టను అని లోకేష్ తీవ్రంగా హెచ్చరించారు.

అందుకే వరుసగా తప్పుడు ఆరోపణలు చేసిన, కట్టుకథలు రాసిన వారందరిపైనా పరువునష్టం కేసులు వేస్తున్నానని, ఇప్పటివరకూ సివిల్, క్రిమినల్ కలిపి 8 కేసులు వేశానని, ఇంకా వేస్తానని లోకేష్ తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి మరీ టీడీపీ కేడర్‌ని ఇబ్బంది పెడుతున్న అధికారులు, మీడియా సంస్థలపైనా న్యాయ పోరాటం కొనసాగుతుందని, తప్పుడు వార్తలు రాయాలన్నా, అవాస్తవ ప్రచారం చేయాలనుకునే ప్రతి ఒక్కడూ భయపడేలా చేయడం తన ఉద్దేశమన్నారు.

నేను తప్పుచేస్తే నా తండ్రే నన్ను జైలుకి పంపుతాడు.. జగన్ తండ్రిలా కాపాడడు..మేము ఆధారాలతో సహా జగన్ అవినీతిపై ఆరోపణలు చేశామని, యువగళం పాదయాత్రలో సాక్ష్యాలు, ఆధారాలతో వైసీపీ నేతలు, ఎమ్మెల్యేల బండారం బయటపెడుతున్నానని, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి బండారాన్ని ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు.

### పింక్ డైమండ్ ఎక్కడ జగన్ రెడ్డి?

విజయసాయిరెడ్డి గతంలో తమపై పింక్ డైమండ్ ఆరోపణలు చేశారని, మరి జగన్ ముఖ్యమంత్రిగా ఉండి, వై.వీ. సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉండి కూడా పింక్ డైమండ్ ఎలా పోయిందో.. ఎక్కడుందో... ఎందుకు నిగ్గుతేల్చలేదని లోకేష్ నిలదీశారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాలకు వాడుతున్న నీచులు వైకాపావాళ్లని... దేవాన్ష్ ప్రతి పుట్టినరోజుకి తిరుమలలో అన్నదానానికి ఇప్పటివరకూ 3 కోట్లు దానం చేసిన కుటుంబం మాదని.. అటువంటి మాపైనే ఆరోపణలు చేసి, వారి దిగజారుడుతనాన్ని వెల్లడించుకున్నారని లోకేష్ వివరించారు.

### పేదల్ని మోసగిస్తున్న జగన్...

రాజధాని అమరావతిలో ఆర్ - 5 జోన్లో పేదలకు ఇళ్లంటూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మరో మోసానికి దిగజారాడని లోకేష్ ధ్వజమెత్తారు. జగన్ చేపట్టిన ఇళ్లనిర్మాణం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని తెలిసీ పేదల పేరుతో రాజకీయ నాటకం ఆడాడని ఆయన ఆరోపించారు. పేదల పట్ల అంత ప్రేమే ఉంటే వివాదాస్పద స్థలంలో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాడని, నాలుగేళ్లకు పైగా అధికారంలో ఉండి పేదలకు చెప్పిన మేరకు ఎందుకు ఇళ్లు కట్టించలేదని, తెదేపా ప్రభుత్వం కట్టించిన ఇళ్లను పేదలకు ఇవ్వకుండా శిథిలం చేశాడని... ఇది జగన్‌రెడ్డి పేదల వ్యతిరేక మానసికతకు నిదర్శనమని లోకేష్ వ్యాఖ్యానించారు.

### మంగళగిరిలో గెలిచేది తెదేపానే...

పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ నిరంతరం అండగా ఉంటుందని... వారిపై జగన్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెడితే న్యాయపోరాటానికి పార్టీ చిత్తశుద్ధితో సహాయం అందిస్తోందని... కార్యకర్తలను వేధిస్తున్న వారి భరతం పడతామని లోకేష్ హెచ్చరించారు.

కరోనా సమయంలోనూ, యువగళం యాత్ర సమయంలోనూ మంగళగిరి ప్రజలతో నిత్యం సంపర్కంలో ఉంటున్నానని.. మంగళగిరి ప్రజల ప్రయోజనం కోసం 23 పథకాలు అమలు చేస్తున్నానని... వచ్చే ఎన్నికల్లో తాను గెలిచి మరింత మేలు చేకూరుస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు దాదాపు 20వేల ఇళ్లు నిర్మించవలసిన అవసరం ఉందని తెదేపా అధికారంలోకి వచ్చాక ఆ పని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.



# నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలోకి చేరికలు

## వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు టీడీపీలో చేరిక

మంగళగిరి (చైతన్యరథం) మంగళగిరి నియోజక వర్గంలో వివిధ పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరికలు ఇంకా జోరందుకు న్నాయి. తెలుగుదేశం పార్టీ పట్ల రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజాదరణకి ఈ చేరికలు నిదర్శనం. మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి చూపుతున్న చొరవతో అందరి చూపు తెలుగుదేశం వైపే. వైసీపీ నుంచే కాకుండా ఇతర పార్టీ నేతలు కూడా టిడిపిలో చేరుతున్నారు. శుక్రవారం మంగళగిరి నియోజక వర్గం, తాడేపల్లి మండలం చిర్రావూరులోని వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాల వారు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో ఆపార్టీలో చేరారు.

మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సార్ భవన్‌లో వారు లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పసుపు కండువాలు కప్పిన లోకేశ్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నారా లోకేష్ నాయకత్వంపై నమ్మకంతో టీడీపీలో చేరుతున్నట్లు వారంతా ప్రకటించారు. లోకేష్‌ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకొంటామని తెలిపారు.

ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ అవినీతి, అరాచక విధానాలతో వైసీపీ పతనం మొదల్కైందని, పెద్ద ఎత్తున వైసీపీ నేతలు తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారన్నారు. నియోజక వర్గంలో చాలా గ్రామాల్లో ప్రజలు టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు. తెలుగు దేశం పార్టీలో చేరిన వారిలో కూరపాటి అదిశేషు, పోకల శ్యాం, లింగాల పవన్ కుమార్, పసుపులేటి నరేంద్ర, కూరపాటి ఆదాం, పోకల మార్కండే యులు, కొల్లూరి బుల్లి ఉన్నారు.



# ముఖ్యమంత్రి కార్యాలయంలో దొంగలు పడ్డారు

సీఎంఓలో అవినీతి బాగోతంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్

అమరావతి: ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) దొంగలు, అవినీతి పరులతో నిండిపోయిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. ముఖ్యమంత్రికి, అధికారులకు తెలియకుండా సీఎంఓలో క్రిందిస్థాయి ఉద్యోగులు కొందరు అధికారుల డిజిటల్ సంతకాలతో లాగిన్ అయ్యి కొన్ని ఫైల్స్ క్లియర్ చేశారని పోలీసు కేసు పెట్టటం, ఈ కేసులో కింది స్థాయి ఉద్యోగులను అరెస్టు చేయడం జగన్మోహన్‌రెడ్డికి సిగ్గుచేటని శుక్రవారం ఒక ప్రకటనలో వర్ల తప్పుబట్టారు. పై అధికారులకు తెలియకుండా, సీఎం సంతకంతో ఆమోదం పొందకుండా, క్రిందిస్థాయి ఉద్యోగులు అ ఫైళ్లను ఎలా క్లియర్ చేస్తారు? ముమ్మాటికీ ఈ ఫైల్స్ అన్నీ పై అధికారులకు, ముఖ్యమంత్రికి తెలిసే దొంగ డిజిటల్ సంతకాలతో, దురుద్దేశంతోనే లాగిన్ చేశారు. పై అధికారులను అరెస్టు చేయకుండా కంటితుడుపు చర్యలా క్రిందిస్థాయి ఉద్యోగులను అరెస్టు చేయడం సరైనది కాదు. సీఎంఓ లోని వసూల్ రాజా(మిస్టర్ 20 శాతం)కు తెలియకుండా ఏ ఫైల్ కూడా ముందుకు నడవదు. అంతా ఆయన కనుసన్నల్లోనే నడుస్తుంది. వసూల్ రాజా అవినీతి సంపాదనపై దర్యాప్తు చేయడం కోసం ఇద్దరు రిటైర్డ్ పోలీసు అధికారులను మా పార్టీ నియమించింది. వసూల్ రాజాకి సంబంధించిన అవినీతి బాగోతం, తమిళనాడు రాష్ట్రంలో పూనమల్లి హైవేలో ఆయన కొన్న భూములు వివరాలు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఆయన, ఆయన బినామీల పేరిట కొన్న ఆస్తుల వివరాలు సేకరించేందుకు వారిని నియమించాం. సీఎంఓ ప్రమేయం లేకుండా దొంగతనంగా క్లియర్ చేసిన ఫైళ్ల వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. అవినీతి సామ్రాట్, వసూల్ రాజా, మిస్టర్ 20 శాతంగా పేరుపొందిన అధికారిని, సీఎంఓ నుంచి ముఖ్యమంత్రి తరిమేయాలి. ముఖ్యమంత్రికి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా బాధ్యత వహించి రాజీనామాచేయాలి.సీఎంఓలో జరిగిన అవినీతి బాగోతంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలి. సీఎంఓలో అవినీతి సూత్రధారిగా చెప్పబడుతున్న మామ ఎవరు.. ఎవరికి మామ అనే విషయమై ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# బాబు కాన్వాయిపై దాడి.. భగ్గుమన్న టీడీపీ నేతలు

● టీడీపీ శ్రేణులపై రాళ్ల దాడి, పోలీసుల లాఠీఛార్జిని ఖండించిన టీడీపీ నేతలు ● విధ్వంసానికి పెద్దిరెడ్డే కారణమంటూ తీవ్ర ఆగ్రహం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు రెచ్చిపోయారు. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్లులో విధ్వంసం సృష్టించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేపట్టినట్టి 'ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' పర్యటనను అడ్డుకునేందుకు వాహనాలు అడ్డుపెట్టి, బీభత్సం సృష్టించారు. అంతేకాకుండా, టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన బ్యానర్లను చించేసి.. ప్రతిపక్ష నేతలపై రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనలో మదనపల్లె మండలం కొత్తపల్లి ఎంపీటీసీ దేవేంద్రతో పాటు మరికొంత మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల కార్యకర్తలను నిలువరించేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడిని మాత్రం ఆపలేదు. దీంతో పోలీసులు రాళ్ల దాడి చేస్తున్న మూకలను నియంత్రించ కుండా టీడీపీ కార్యకర్తలపై లాఠీఛార్జీ చేశారు. ఈ దాడిని టీడీపీ నేతలు ఖండించారు.

- అమరావతి (చైతన్యరథం)



ఈసారి ఏపీకి చంద్రబాబు సీఎం కాకపోతే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పుతాయి. ఎంతలా అంటే.. "మన భార్య.. మన భార్య కాదు" వంటి పరిస్థితులు తలెత్తుతాయి. ప్రజాస్వామ్యంలో ఈ పరిణామం మంచిది కాదు. భయపెట్టేవాళ్లు ఉంటూరు.. ధైర్యంగా పోరాడాలి.

- కేంద్ర మాజీ మంత్రి అశోకగజపతిరాజు



పుంగనూరు విధ్వంసానికి కారణం పెద్దిరెడ్డి, పోలీసు యంత్రాంగమే. ఈ ఘటనపై విచారణ జరిపించాలి. నేను పుంగనూరు రోడ్డుపై తిరగకూడదా? పుంగనూరు రోడ్డు మీ తాత జాగీరా? ప్రజలు తిరగబడితే మీరు పారిపో తారు. నెత్తురోడుతున్నా నిలబడిన కార్యకర్తలను అభినందిస్తున్నా.

- కాల్వ శ్రీనివాసులు



పుంగనూరులో చంద్రబాబు, టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణుల దాడిని ఖండిస్తున్నాం. జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది. టీడీపీ నాయకుల ప్రతి రక్తపు బొట్టుకు మూల్యం చెల్లించకతప్పదు. వైసీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారు. పోలీసులు లేకుండా రాజకీయం చేసి చూపిస్తే.. టీడీపీ పవర్ ఏంటో తెలుస్తుంది.

- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



పుంగనూరులో పోలీసుల సహకారంతో దౌర్జన్యకాండ. ప్రభుత్వానికి సహకరిస్తున్న పోలీసుల పేర్లు రెడ్ బుక్ లో ఎక్కుతున్నాయి. కేంద్రం, గవర్నర్ జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి.

- టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే దాడులు చేస్తున్నారు. పోలీసుల వైఫల్యం వల్లే వైసీపీ రౌడీల ఆగడాలు. వైసీపీ గూండాల దుశ్చర్యలకు మూల్యం చెల్లించక తప్పదు.

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



పుంగనూరులో టీడీపీ శ్రేణులపై దాడిని ఖండిస్తున్నా. వైసీపీ దాడులు చేస్తున్నా పోలీసులు నిరోధించట్లేదు. విధుల్లో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి. దాడికి డీజీపీ సమాధానం చెప్పాలి. వైసీపీ నేతలకు కళ్ల ముందు ఓటమి కనబడుతోంది. ఓడిపోతారనే అరాచకాలకు పాల్పడుతున్నారు.

- జీవీ ఆంజనేయులు



అధికార బలంతో అరాచకం సృష్టిస్తే ప్రజా కోర్టులో శిక్ష తప్పదని పెద్దిరెడ్డి, జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యవాదిగా, ప్రతిపక్ష నాయకుడిగా దేశంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు చంద్రబాబు నాయుడుకి ఉంది. రాష్ట్రానికి జగన్ రెడ్డి , పుంగనూరుకు పెద్దిరెడ్డి శనిలా తయారయ్యారు.

- పర్ల కుమార్ రాజా



టీడీపీకి ప్రజాదరణను చూసి ఓర్వలేకే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ దాడులు. వైసీపీ దాడులు చేస్తున్నా పోలీసులు చోద్యం చూశారు. బాధ్యులపై డీఎస్పీ, సీఐను వెంటనే సస్పెండ్ చేయాలి. ఘటనకు బాధ్యులైన అధికారులు కోర్టు కేసులు ఎదుర్కోక తప్పదు. టీడీపీ పాలనలో ఎందరో పాదయాత్రలు చేశారు.. ఇటువంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా? వైసీపీ దాడులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడేది లేదు.

- బొండా ఉమామహేశ్వరరావు



వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టినా టీడీపీ శ్రేణులు సంయమనంతో ఉన్నారు. కావాలనే పెద్దిరెడ్డి గొడవలు సృష్టిస్తున్నారు. రాయలసీమలో గొడవలకు జగన్ బాధ్యత వహించాలి. వైసీపీ శ్రేణుల దాడుల్లో పోలీసులకు కూడా గాయాల య్యాయి. తానే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే పిచ్చితో జగన్ ఉన్నారు. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు.

- పల్లె రఘునాథ్ రెడ్డి



శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలాగా వైసీపీ గూండాలు వ్యవహరించడంతో పాటు, తెలుగుదేశం కార్యకర్తలపై భౌతిక దాడులకు తెగబడ్డారు. టీడీపీ నాయకులకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు కార్లను ధ్వంసం చేసి తగలబెట్టారు. గతంలో కూడా ఇటువంటి దాడులు నందిగామ, ఎర్రగొండపాలెంలో చంద్రబాబుపై జరిగాయి. అయినా పోలీసులు వీటిని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారు.

- దేవినేని ఉమామహేశ్వరరావు



పుంగనూరులో టీడీపీ కార్యకర్తల దెబ్బకు వైసీపీ శ్రేణులు పారిపోయాయి. ఎస్పీ రిశంత్‌రెడ్డి వైసీపీ నేతలా మాట్లాడుతున్నారు. ఇకపై దాడికి ప్రతిదాడి తప్పదు. ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోరు.

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి



చంద్రబాబు కాన్వాయ్‌పై వైసీపీ దాడిని ఖండిస్తున్నాం. ప్రాజెక్టులపై వైసీపీ వైఫల్యాన్ని చంద్రబాబు ఎండగడుతున్నారు. చంద్రబాబు సభలకు ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసీపీ దాడులు చేస్తోంది. వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కళావెంకట్రావు



ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది. చంద్రబాబులాంటి నాయకుడికే రక్షణ లేకుంటే.. ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడిది? వైసీపీకి శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టేందుకు ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



పుంగనూరులో టీడీపీ శ్రేణులపై వైసీపీ కార్యకర్తల రాళ్లదాడిని ఖండిస్తున్నాం. పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలి. వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుంది. అందుకే అరాచకాలకు పాల్పడుతున్నారు.

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి



పుంగనూరులో టీడీపీ కార్యకర్తలపై దాడి జరగడం దుర్మార్గం. దాడి ఘటనపై గవర్నర్, డీజీపీ చర్యలకు ఉపక్రమించాలి. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన రావాల్సి ఉంది.

- టీడీపీ ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి



టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారు. మీకు వైసీపీపై ప్రేమ ఉంటే మీ యూనిఫామ్ తీసేసి వైసీపీలో చేరండి. అంతేగాని పోలీస్ వ్యవస్థకు మచ్చ తేవద్దు. పోలీసు వైఫల్యం కారణంగా సహనం కోల్పోతే పిల్లి అయినా పులి అవుతుంది అనేదానికి నిదర్శనమే ఈరోజు సంఘటన.

- ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్



పుంగనూరులో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ అల్లరి మూకల దాడి పైశాచిక చర్య. వైసీపీ నియంతృత్వ వైఖరికి ఇది పరాకాష్ట. దాడికి తెగబడిన వైసీపీ మూకలను పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలి.

-టీడీపీ నేత బీద రవిచంద్ర



చంద్రబాబుపై రాళ్ల దాడి హేయమైన చర్య. ఇది రాష్ట్ర ప్రజలపై చేసిన దాడి. చంద్రబాబుపై రాళ్ల దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం చేతగాక, ప్రతిపక్ష నాయకులపై దాడులకు ఎగబడడం సిగ్గుచేటు.

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ



ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపే హక్కు లేకుండా కుట్రలు చేస్తున్నారు. టీడీపీ జెండాను చూస్తేనే వైసీపీ నేతలు వణుకుతున్నారు. బరితెగించి దాడికి పాల్పడుతున్నవారు భవిష్యత్‌లో చింతించే రోజు వస్తుంది.

- శిష్ట లోహిత్

# పుంగనూరు దాడిపై దేశం శ్రేణుల ఆగ్రహ జ్వాలలు


ఆదోనిలో


ఆలూరులో


అనంతపురంలో


అరకులో



బనగానిపల్లెలో


బీమడోలులో


బీమిలీలో


చీపురుపల్లిలో


చీరాలలో


సూళ్లూరుపేటలో


గుంతకల్లులో



గురజాలలో


కళ్యాణదుర్గంలో


కందుకూరులో


కోవూరులో


మంత్రాలయంలో


నంద్యాలలో


నరసరావుపేటలో


విజయనగరంలో


పాణ్యంలో


రాజోలులో


సంతనూతలపాడులో


తిరుపతిలో


తునిలో

పేదల ఇళ్ల ముసుగులో

# రాజధాని విధ్వంసమే లక్ష్యంగా జగన్నాటకం

- సీఎం జగన్‌పై విరుచుకు పడిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ -

- పేదల ఇళ్లకు టీడీపీ అడ్డుపడినట్టు జగన్ రెడ్డి విషప్రచారం
- ఆర్ -3 జోన్లో పేదల నివాసానికి సిద్ధంగా 675 ఎకరాలు
- ఇక్కడ చంద్రబాబు ఆలోచన ప్రకారం పేదలకు లక్షా 90వేల ఇళ్లు కట్టొచ్చు
- అవి కాదని కొత్తగా ఆర్-5 జోన్ పేరుతో 1402 ఎకరాలు ఎందుకు సేకరించారు
- పేదలకు నిజంగా న్యాయం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపింది చంద్రబాబే

అమరావతి (చైతన్యరథం): పేదల ఇళ్ల ముసుగులో రాజధాని అమరావతి విధ్వంసమే లక్ష్యంగా జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. తానొక్కడే పేదల పక్షపాతి అయినట్టు, పదేపదే పేదల జపం చేస్తూ ప్రపంచంలో అందరికంటే ఎక్కువగా వారిని వంచిస్తున్న జగన్ రెడ్డి కుట్రలు, మోసాల్ని రాష్ట్ర హైకోర్టు భగ్నం చేసిందన్నారు. పేదలకు మేలుచేసే ముసుగులో వేలకోట్లు మింగేస్తున్న జగన్ రెడ్డి, కేవలం అలా నటిస్తూ తన చుట్టూఉండే వారిని నమ్మించే ప్రయత్నం చేస్తుంటారని, వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా ఉంటాయన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం పట్టాభి విలేకరులతో మాట్లాడుతూ పేదల పక్షపాతినని, వారిని ఉద్ధరించడంలో తనను మించినవారు ఎవరూ లేరన్నట్టు నటిస్తున్న జగన్ కుట్రలు భగ్నమయ్యాయన్నారు. ఎలాంటి మోసాలు, కుట్రలకు తావు లేకుండా పేదవాడికి నూటికి నూరుశాతం మేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అమరావతిలో అయినా, రాష్ట్రంలో అయినా నిజంగా పేదలకు న్యాయం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపింది చంద్రబాబే. చేతిలో సొంత మీడియా ఉందని పిచ్చిరాతలు రాస్తారా? పేదలకు ఇళ్లప్లాట్లు అందనివ్వకుండా తెలుగుదేశం అడ్డుపడుతునట్టు జగన్ రెడ్డి విష ప్రచారానికి తెరలేపారు. జగన్ రెడ్డి ఆడుతున్న జగన్నాటకంలోని గుట్టుమట్లు పేదలు అర్థం చేసుకోవాలన్నారు.

### టీడీపీ ప్రభుత్వం రాజధానిలో ఒక్కో అవసరానికి ఒక్కో జోన్ కేటాయించింది

రాజధానిలో పేదలకు టీడీపీ ప్రభుత్వం స్థానమే కల్పించలేదని, ఆర్ - 5 జోన్‌తో తానొక్కడే పేదల ఉద్ధరణకు సిద్ధమైనట్టు జగన్ రెడ్డి తన మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారని పట్టాభి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానిలో అనేక అవసరాలకోసం వివిధ రకాల జోన్లను మాస్టర్ ప్లాన్లో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆ క్రమంలో గృహనిర్మాణాలకు ప్రత్యేకంగా చంద్రబాబు ఆర్-1, ఆర్-2, ఆర్-3, ఆర్-4 జోన్లు ఏర్పాటు చేశారు. దానిలో ప్రత్యేకించి ఆర్ -3 జోన్లో పేదలకు కూడా ఇళ్లు నిర్మించడానికి తగినంత భూమి సిద్ధంగా ఉంచారు. 2014-19 మధ్య అదే ఆర్-3 జోన్ లోని 44 ఎకరాల భూమిలో చంద్రబాబు పేదవారి కోసం 5024 ఇళ్లు నిర్మించారు. ఆర్-3 జోన్‌లో ఇంకా 1675 ఎకరాల భూమి మిగిలి ఉందన్నారు.

### అమరావతి మాస్టర్ ప్లాన్.. రాజధాని జోన్ల గురించి జగన్ రెడ్డికి తెలియదా?

అమరావతిలోని జోన్ల గురించి జగన్ రెడ్డికి తెలియదా అని పట్టాభి ప్రశ్నించారు. పేదలకు ఆర్ - 3 రెసిడెన్షియల్ జోన్లో కాకుండా, మొత్తం మాస్టర్‌ప్లాన్‌ను నాశనం చేసి, నాన్ పొల్యూటింగ్ ఇండస్ట్రియల్ జోన్‌లోని 670 ఎకరాలు, బిజినెస్ పార్క్ జోన్ లోని 31ఎకరాలు, టౌన్ సెంటర్ జోన్లోని 42 ఎకరాలు, రీజినల్ సెంటర్లోని 62 ఎకరాలు, ఎడ్యుకేషన్ జోన్‌లోని 74 ఎకరాలు, ఇతరత్రా కలిపి మొత్తంగా 1402 ఎకరాలు లాక్కొని ప్రత్యేకంగా మరొక జోన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? మీకు అందుబాటులో ఆర్ - 3 జోన్లో 1675 ఎకరాల భూమి ఉన్నప్పుడు, ఇతర జోన్లలోని భూమిని ఎందుకు లాక్కున్నారు? రాజధానిని నాశనం చేయాలన్న ఆలోచనతోనే జగన్ ఇలా మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని నమ్మబలికారు. అవసరం లేకపోయినా గతంలో సుప్రీం కోర్టు చెప్పినదానికి విరుద్ధంగా ఇళ్లస్థలాల ముసుగులో ప్రత్యేకంగా ఆర్ - 5 జోన్ కేటాయించడాన్నే రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వవద్దని రాజధాని రైతులు, ప్రతిపక్షాలు అనడంలేదు. పేదల నివాసాలకు ఆర్ -3 జోన్ లోని 1675 ఎకరాలు సిద్ధంగా ఉండగా, అక్కడ కాకుండా రాజధాని అభివృద్ధికి దోహదపడే ఇతర జోన్లను నాశనంచేసి, భూములు లాక్కోవడాన్నే తప్పుపట్టారని పట్టాభి వివరించారు.

### రాజధానిని నాశనం చేయాలనే కుట్రలో భాగంగానే..

సీఆర్డీఏ యాక్ట్ ప్రకారం రాజధాని ల్యాండ్ పూలింగ్ పరిధిలోని గ్రామాల్లోని పేదలకే ఆ ప్రాంతంలో ఇళ్లు కేటాయించాలనే నిబంధన ఉంటే, జగన్ రెడ్డి దానికి విరుద్ధంగా ఎక్కడో ఇతర ప్రాంతాల్లోని వారికి ఇళ్లు ఇవ్వడానికి సిద్ధమయ్యారని పట్టాభి ఆరోపించారు. ఏపీ సీఆర్డీఏ చట్టంలోని నిబంధనలనే హైకోర్టు కూడా స్పష్టంగా చెప్పింది. ల్యాండ్ పూలింగ్ పరిధిలోని గ్రామాల్లోని పేదలకే ప్రభుత్వం న్యాయం చేయాలని రాష్ట్ర హైకోర్ట్ పేర్కొంది. కానీ జగన్ రెడ్డి ఆర్ -5 జోన్ పేరుతో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో 5 శాతం కూడా ల్యాండ్ పూలింగ్ పరిధిలోని గ్రామాల పేదలకు ఇవ్వలేదు. ల్యాండ్ పూలింగ్ పరిధిలోని 29 గ్రామాల్లోని పేదల్ని కాదని, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని పేదల్ని తీసుకొచ్చి భూములిస్తామని చెప్పడం అన్యాయం కాదా? గతంలో పేదలకు ఇళ్లు-జగనన్న కాలనీలు అని ప్రభుత్వం ఒక కార్యక్రమం చేపట్టింది. దానిలో ఆప్షన్ -3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి పేదలకు ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వమే నిర్మించి ఇచ్చే ఇళ్ల కోసం గుంటూరు జిల్లాలో 36,645 మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు. అలానే ఎన్టీఆర్ జిల్లాలో 35,369 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా రెండుజిల్లాల్లో 72,014 మంది పేదవారు ప్రభుత్వం నిర్మించే ఇళ్లకోసం దరఖాస్తు చేసుకుంటే, ఈ ప్రభుత్వం ఈ ఏడాది జూన్ వరకు కేవలం 3,401 ఇళ్లు మాత్రమే పూర్తిచేశారు. ఇది దరఖాస్తు చేసుకున్న ఇళ్ల సంఖ్యలో 4.7శాతం మాత్రమే. రెండు జిల్లాల్లో 72 వేలమంది పేదలు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇస్తుందని ఆశగా ఎదురు చూస్తుంటే, వారికి ఇళ్లు ఇవ్వకుండా రాజధానిలో ఇళ్ల పేరుతో వంచిస్తారా? రెండు జిల్లాల్లో ప్రభుత్వమిచ్చే ఇళ్లకోసం ఎదురుచూస్తున్న వారికి న్యాయం చేయకుండా, వారు నివాసముడే ప్రాంతాలను కాదని, ఎక్కడో దూరంగా రాజధానిలో ఇళ్లు ఇస్తారా? ఇళ్లు ఇచ్చినంత తేలిగ్గా వారికి ఉపాధి అవకాశాలు కల్పించగలరా అని పట్టాభి ప్రశ్నించారు.

### సీఆర్డీఏకి రూపాయి కూడా ఇవ్వకుండా...

రాజధాని ప్రాంతంలో వివిధ అవసరాల కోసం కేటాయించే భూములకు కనీస ధరగా ఎకరాకు రూ.4.10 కోట్ల ధరను గత టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. పేదల ఇళ్ల నిర్మాణం కోసం తీసుకునే భూమికి దానిలో 25 శాతం అంటే ఎకరాకు రూ.కోటి చెల్లిస్తే చాలని పేర్కొంది. ఆ విధంగా పేదలకు అవసరమైన టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం చంద్రబాబు 44 ఎకరాలకు రూ.44 కోట్లు సీఆర్డీఏకు చెల్లించి, 5024 ఇళ్లు పేదల కోసం నిర్మించారు. ఆ లెక్కన జగన్ రెడ్డి కూడా నిబంధనల ప్రకారం, పేదల కోసం రాజధానిలో కొత్తగా సేకరించిన 1402 ఎకరాలకు ఎకరాకు కోటి చొప్పున, రూ.1402 కోట్లు సీఆర్డీఏకి చెల్లించాలి. కానీ జగన్‌రెడ్డి ఎకరాకు రూ.24.60 లక్షలు చెల్లిస్తే చాలని, మొత్తంగా రూ.345 కోట్లు చెల్లిస్తామని చెప్పారు. కానీ నేటికీ ఆ మొత్తంలో రూపాయి కూడా సీఆర్డీఏకి చెల్లించ కుండా, పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో హడావిడిగా శంకుస్థాపన చేయడం మోసం కాదా అని పట్టాభి ప్రశ్నించారు. జగన్ మోసాన్ని గుర్తించే, ప్రభుత్వంపై రాష్ట్ర హైకోర్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాట నిజంకాదా? రూ.345 కోట్లుగా నిర్ణయించిన ధరను పూర్తిగా చెల్లించిన తర్వాతే పేదవారి ఇళ్లకోసం సేకరించిన భూమిలోకి అడుగు పెట్టాలని హైకోర్ట్ స్పష్టం చేసింది. కనీసం రూ.345 కోట్లు కూడా చెల్లించలేని జగన్ రెడ్డి, దాదాపు రూ.1100 కోట్లతో కేంద్రప్రభుత్వ సహకారం కూడా లేకుండా తానే స్వయంగా 47వేల ఇళ్లు పేదలకోసం నిర్మిస్తానంటే ఎలా నమ్మాలి? గతంలో సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా రాజధాని మాస్టర్



ప్లాన్‌లో మార్పులు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రప్రభుత్వం పేదలకు కేటాయించే ఇళ్ల పట్టాల చెల్లుబాటు న్యాయస్థానం తుది తీర్పునకు లోబడే ఉంటుందని సుప్రీంకోర్టు చెప్పింది. పేదల ముసుగులో రాజధానిని నాశనం చేయడమే జగన్‌రెడ్డి అజెండా తప్ప, నిజంగా పేదలకు న్యాయం చేయడానికి కాదని పట్టాభి స్పష్టం చేశారు.

### నిజంగా పేదలకు ఇళ్లు నిర్మించాలనే ఆలోచనే ఉంటే...

జగన్ రెడ్డి ఆడుతున్న జగన్నాటకంలోని గుట్టుమట్లు పేదలు అర్థం చేసుకోవాలి. జగన్ రెడ్డి తన స్వార్థం కోసం సృష్టించిన ఆర్-5 జోన్లో కాకుండా, చంద్రబాబు గతంలో ఆర్-3 జోన్‌లోని 44 ఎకరాలలో, ఎకరాకు 114 మందికి ఇళ్లు దక్కే విధంగా, గేటెడ్ కమ్యూనిటీల్లో ఉండే అన్ని సౌకర్యాలతో జీ ప్లస్ 3 పద్ధతిలో 5024 ఇళ్లు కట్టారు. చంద్రబాబు డిజైన్ చేసిన ప్రకారం ఆర్ - 3 జోన్లో మిగిలిన 1675 ఎకరాల్లో, ఎకరానికి 114 మంది చొప్పున ఇళ్లుకడితే, లక్షా 90వేల మంది పేదవారికి మంచి అపార్ట్‌మెంట్ల తరహాలో ఇళ్లు కట్టి ఇవ్వొచ్చు. జగన్‌రెడ్డికి పేదలకు ఇళ్లు ఎలా నిర్మించాలో తెలియకపోతే చంద్రబాబుతో ట్యూషన్ చెప్పించుకోవాలి. అంతేగానీ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే దుర్మార్గపు ఆలోచనలు చేయవద్దు. నిజంగా జగన్‌రెడ్డికి పేదలపై ప్రేమే ఉంటే, అందుబాటులో ఉన్న ఆర్-3 జోన్ లోని భూమిలో పేదలకు ఇళ్లు కట్టిస్తానని, తక్షణమే జీవో ఇచ్చి చట్టవిరుద్ధమైన ఆర్ -5 జోన్ ను రద్దుచేయాలి. జగన్ రెడ్డి ఆ పని చేస్తే మేమే శాలువాలతో ఆయన్ని సత్కరిస్తాం. ఇతర జిల్లాల్లో పేదలకు అవసరమైన ఇళ్ల నిర్మాణం పట్టించుకోని జగన్ రెడ్డి, పేదలకు రాజధానిలో ఇళ్లు నిర్మించి ఇస్తారా? తన రాజధాని విచ్ఛిన్న కుట్రలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలను బూచిగా చూపుతున్న జగన్‌రెడ్డికి, నిబంధనల ప్రకారం నడుచుకుంటే కోర్టులు తప్పుపట్టవని తెలియదా? చంద్రబాబు పేదల కోసం వేసిన ప్రణాళికలు ఏమిటో, రాజధాని నిర్మాణం కోసం చేసిన ఆలోచనలేమిటో, జగన్ రెడ్డి చేస్తున్న కుట్రలేమిటో ప్రజల తెలుసుకోవాలని పట్టాభి కోరారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకి గ్యారంటీ



గూడూరు (చైతన్యరథం): తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి అధ్వర్యంలో వాకాడు మండలం పూడిరాయి దోరువు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు సహకారంతో తెలుగు మహిళా కమిటీ సభ్యులు అందరూ కలిసి పంచాయతీ నందు ఇంటింటికీ కరపత్రాలు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి గుండాల భారతి, నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ల సుబ్బమ్మ, వాకాడ మండలం మాజీ జడ్పీటీసీ బత్తిన ప్రమీల, వాకాడు మండల మహిళా అధ్యక్షురాలు సునీత, మహిళా కమిటీ సభ్యురాలు చిరంజీవమ్మా, రమణమ్మ, మాజీ కౌన్సిలర్లు కోడిపర్తి కల్పన, పి శ్రీదేవి, ఎస్ కె నూర్జాన్, శుభ రత్నమ్మ, ఎస్ కే పర్వీన్, పోటాక లక్ష్మి, సుధా, రేవతి వాకాడు మండలం పార్టీ అధ్యక్షుడు మధు రెడ్డి, డి.కృష్ణమూర్తి, శ్రీనివాసులురెడ్డి, గున్నయ్య, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యం

మహాశక్తి ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని, సంపూర్ణ మహిళా సాధికారత టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడే సాధ్యమవుతుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ మహానాడు వేదికగా చంద్రబాబు విడుదల చేసిన మినీమ్యానిఫెస్టో పేదలకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. అందులో భాగంగానే మహాశక్తి పేరుతో మహిళలకు ప్రత్యేక పథకాలు తీసుకురావడం అభినందనీ యమన్నారు. మహాశక్తి పేరుతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 నేరుగా ఇంటికి చేరుతాయన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి రూ.15 వేలు నేరుగా ఆ తల్లికే చేరుతాయన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించడంతో పాటు రూరల్ ప్రాంతాల్లోని ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని, దేవరపాలెం గ్రామ అభివృద్ధికి గత నాలుగేళ్లలో శక్తికి మించి పనిచేశానని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ పరిశీలకులు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే జగన్‌కి చెంప పెట్టు!

అమరావతి రాజధానిలో ఆర్5 జోన్‌లో పేదల ఇళ్ల నిర్మాణంపై మూర్ఖంగా,మొండిగా వ్యవహరించిన జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంప పెట్టు. అమరావతి ఆర్5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాలను నిలుపుదల చేస్తూ హైకోర్టు స్టే ఇవ్వడం అమరావతి రాజధాని రైతుల అద్భుత విజయం అని చెప్పాలి. కుట్ర పూరితంగా వ్యవహరించి రైతులతో చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించింది. అమరావతిని నాశనం చెయ్యాలన్న రాజకీయ దురుద్దేశంతోనే ఆర్5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకొన్నది. ఆర్5 జోన్ చట్ట విరుద్ధమని అందరు చెబుతున్నా వినకుండా మూర్ఖంగా ముందుకు పోయి జగన్ ప్రభుత్వం బోర్లా పడ్డది.ఆర్5 జోన్‌లో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు చేపట్టవద్దని స్టే విధిస్తూ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చెయ్యడం హర్షణీయం. హైకోర్టు తీర్పుతో అయినా జగన్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి. జగన్ ప్రభుత్వం కావాలనే రాజధాని అమరావతిని ధ్వంసం చెయ్యాలనే దుర్బుద్ధితోనే ఎలక్ట్రానిక్ సిటీ, పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన భూముల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి పూనుకొన్నది. రాజధాని మాస్టర్ ప్లాన్‌ను విచ్ఛిన్నం, విధ్వంసం చెయ్యడం ద్వారా రాజధాని అమరావతిని నామరూపాలు లేకుండా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ కుట్ర పూరితంగా వ్యవహరించింది. అప్పటి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిఆర్డీఏ యాక్ట్ ను తీసుకువచ్చింది, సిఆర్డీఏ యాక్ట్ ప్రకారమే రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ జరిగింది. సి.ఆర్.డి.ఏ చట్టం ప్రకారం ఉచితంగా భూమి ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయాలి. అంతేకాదు రైతులు ఇచ్చిన భూములను రాజధాని అవసరాలకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించ రాదని, రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా మాస్టర్ ప్లాన్ మార్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని గతంలోనే హైకోర్టు తీర్పు చెప్పింది. రైతులకు ప్లాట్లు నిబంధనల మేరకు అభివృద్ధి చేసి కోర్టు తీర్పు ప్రకారం సకాలంలో ఇవ్వాల్సి వుంది. కానీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నా రాజ్యం, నా ఇష్టం నేను చేసిందే న్యాయం,నేను చేసిందే చట్టం అన్న విధంగా హద్దులు దాటిన అహంకారంతో వ్యవహరించి హైకోర్టుతో చివాట్లు తిన్నారు. సుప్రీం కోర్టు తుది తీర్పుకు లోబడి పట్టాలు ఇవ్వచ్చు అని చెబితే ఇళ్లు కట్టేయడమేనా అని హైకోర్టు నిలదీసింది. ఇప్పుడు తల ఎక్కడ పెట్టుకొంటారు జగన్ రెడ్డిగారు? అన్ని కోర్టుల్లో గెలిశామని పేదలను మోసం చేశారు కదా? పేదలకు ఇప్పుడు ఏం చెబుతారు? పైగా ఏపీ రాజధానిలో పేదలు ఉండటానికి వీల్లేదంటుటున్న చంద్రబాబు సహా తెలుగుదేశం పార్టీ పెద్దలు వారి పంతం నెగ్గించుకున్నారు అంటూ సొంత మీడియాలో విషం కక్కుతూ కథనం రాశారు.

రాజధాని అర్ 5 జోన్‌లో ఇళ్ల స్థలాల కోసం 1402 ఎకరాలను గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లు అడగగానే అమరావతి రాజధాని భూములు బదిలీ చేస్తూ ప్రభుత్వం గతంలో జీవోలు ఇచ్చింది. ఆ స్థలాల్లో దాదాపు 50వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. తర్వాత ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కృష్ణాయపాలెం లే అవుట్‌లో ఇటీవల సీఎం ఇళ్ల నిర్మాణ ప్రక్రియకు భూమి పూజ చేశారు. షేర్ వాల్ టెక్నాలజీతో రూ.2.30 లక్షల వ్యయంతో పూర్తి చేసిన ఇంటి నమూనాను సీఎం ప్రారంభించారు. అర్ 5 జోన్‌లో ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతూ రాజధాని గ్రామాల రైతు సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ జేఏసీ అధ్వర్యంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరితో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెల్లడించింది. రాజధానిలో బయటి ప్రాంతాల వారికి ఇచ్చిన ఇళ్ల పట్టాల పై కోర్టు తుది తీర్పుకు లోబడే లబ్ధిదారులకు హక్కులు దఖలు పడుతుందని సుప్రీం కోర్టు విస్పష్టంగా చెప్పిన విషయాన్ని హైకోర్టు గుర్తు చేసింది. ఇంటి స్థలంపై హక్కు విషయంలోనే సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పినప్పుడు అక్కడ ఇళ్ళు కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలా సిద్ధపడుతుందని తప్పు పట్టింది. పేదలకు పంచిన ఇళ్ల స్థలాలపై కోర్టు తీర్పులకు లోబడే ఉంటుందని పట్టా పై ప్రభుత్వం రాసింది కదా, మరి అటువంటప్పుడు అక్కడ ఇళ్ళు ఎలా నిర్మిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఇళ్ల పట్టాల కేటాయింపు కోర్టు ఇచ్చే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొన్న నేపథ్యంలో తీర్పు వ్యతిరేకంగా వస్తే ఇళ్ల నిర్మాణ కోసం ఖర్చు చేసిన వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. అది ప్రజలు కట్టే పన్నుల రూపంలో వచ్చిన ప్రజాధనాన్ని తిరిగి రాబట్టుకోలేమని తెలిసినప్పటికీ వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని, చట్టం చేయడం ద్వారా కోర్టు ఉత్తర్వులను అధిగమించలేరని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువడిన తరువాతనే అక్కడ ఇళ్ల నిర్మాణం చేపట్టాలనే విషయం తెలిసికూడా జగన్ ప్రభుత్వం ఇష్టాను సారం వ్యవహరించి చివాట్లు తిన్నది.

రాజధాని నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూపొందించిన అమరావతి మాస్టర్ ప్లాన్‌కి అనుగుణంగా ఉచితంగా భూములిచ్చిన రైతులకు కౌలు కూడా సక్రమంగా చెల్లించకుండా కనీసం తమ వాటాగా ఇవ్వాల్సిన ప్లాట్ల ను అభివృద్ధి చెయ్యకుండా రైతుల భూమిలో మరొకరికి స్థలాలు కేటాయించి, ఇళ్ళు కట్టించి పేదల ముసుగులో అమరావతిని నాశనం చేసి తానూ రాజకీయ లబ్ధి పొందాలని చూసిన జగన్ రెడ్డి హైకోర్టు తీర్పుతో తల ఎక్కడ పెట్టుకుంటారు? హైకోర్టు తుది తీర్పు వెలువడక ముందే తాము పేదల కోసం న్యాయపోరాటం చేసి విజయం సాధించామని ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన సభలో సిఎం జగన్, మంత్రులు చెప్పారు. కోర్టుల్లో గెలిచామని మోసం చేసిన పేద ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు? రైతుల హక్కులు, త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు, రాజధాని అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న హక్కులు వంటి అంశాలన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, అన్ని వర్గాల ప్రయోజనాలను రక్షించేందుకు ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం విషయంలో కోర్టు తుది ఉత్తర్వులు ఇచ్చేవరకు యథాతథ స్థితి కొనసాగించడమే మంచిదని హైకోర్టు తెలిపింది. రైతులను, అమరావతిని నాశనం చెయ్యడానికి జగన్ రెడ్డి అర్ 5 జోన్ తెచ్చి,రాజధాని అంశం పై సుప్రీం కోర్టులో విచారణ నడుస్తుండగా పేదలకు ఇళ్ల పట్టాలు పంచడం, ఆ పేరుతో పేదలను మోసం చెయ్యడం దారుణం. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ అర్డర్ అమలు చెయ్యకుండా ఈ విధంగా చెయ్యడం చట్ట విరుద్ధం. ఇతర ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో చూపించిన ఆసక్తి రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్ల అభివృద్ధిపై చూపకుండా పేదల ముసుగులో రాజకీయ లబ్ది పొందాలని చూసారు జగన్ రెడ్డి. భూములు కోల్పోయిన వారిలో చిన్న, సన్నకారు రైతులు ఎక్కువ మంది ఉన్నారు. వీరిందరికి మూడేళ్లలో అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లను అప్పగించాల్సి ఉంది.టిడిపి ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్ కొనసాగింపుగా నవనగరాలు ఏర్పాటై, తమకు అభివృద్ధి చేసిన ప్లాట్లను అప్పగిస్తే తమ ప్లాట్లకు మంచి ధరలు వచ్చి ఉండేదని రైతులు అంటున్నారు. హైకోర్టు స్టే ఉత్తర్వులపై తాము సుప్రీంకోర్టుకు వెళతామని ప్రభుత్వ పెద్దలు అంటున్నారు. ఏది ఏమైనా ఆర్-5 జోన్‌లో స్థలాల పంపిణీ, ఇళ్ల నిర్మాణంపై పోరాడుతున్న రాజధాని రైతుల న్యాయపోరాటానికి హైకోర్టు స్టే విధించడం హర్షణీయం.

## జగన్నాటకంలో భాగంగానే ఆర్ 5 జోన్

- రైతులకు అన్యాయం చేస్తే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకుంటాయా జగన్ రెడ్డి
- టీడీపీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి



విజయవాడ (చైతన్యరథం): అమరావతి ఆర్ 5 జోన్ జగన్నాటకంలో భాగంగా పేదలకు ఇళ్ల నిర్మాణాలపై హైకోర్టు స్టే ఇవ్వటం రైతులు సాధించిన విజయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతుల పోరాట ఫలితమని, జగన్ రెడ్డి మూర్ఖత్వంతో రాజధానిని నాశనం చేయడానికి ఆర్ 5 జోన్ లో ఇళ్ల నిర్మాణం చేపట్టారని ధ్వజమెత్తారు. న్యాయస్థానంలో నిలవదని తెలిసి కూడా పేదలను ఊరించి ఉసూరుమనిపించాడు. జగన్ రెడ్డికి నిజంగా పెదలపై చితసుద్ధి ఉంటే ఇళ్ళ నిర్మాణాల కోసం కేటాయించిన ఆర్3 జోన్లో పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలి. కృష్ణా, గుంటూరు జిల్లాలోని పేదలని రాజధానిలో పట్టాలు ఇచ్చిన జగన్ రెడ్డి.. ఆ జిల్లాల్లో కేటాయించి, అప్షన్ 3కింద ఉన్న 80వేల ఇళ్లను నాలుగేళ్లు బనా ఇంకా ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని గురుమూర్తి డిమాండ్ చేశారు

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ముఖ్యమంత్రి కార్యాలయంలో దొంగలు పడ్డారు

- సీఎంఓలో అవినీతి బాగోతంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) దొంగలు, అవినీతి పరులతో నిండిపోయిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. ముఖ్యమంత్రికీ, అధికారులకు తెలియకుండా సీఎంఓలో క్రిందిస్థాయి ఉద్యోగులు కొందరు అధికారుల డిజిటల్ సంతకాలతో లాగిన్ అయ్యి కొన్ని ఫైల్స్ క్లియర్ చేశారని పోలీసు కేసు పెట్టటం, ఈ కేసులో కింది స్థాయి ఉద్యోగులను అరెస్టు చేయడం జగన్మోహన్‌రెడ్డికి సిగ్గుచేటని శుక్రవారం ఒక ప్రకటనలో వర్ల తప్పుబట్టారు. పై అధికారులకు తెలియకుండా, సీఎం సంతకంతో ఆమోదం పొందకుండా, క్రిందిస్థాయి ఉద్యోగులు ఆ ఫైళ్లను ఎలా క్లియర్ చేస్తారు? ముమ్మాటికీ ఈ ఫైల్స్ అన్నీ పై అధికారులకు, ముఖ్యమంత్రికి తెలిసే దొంగ డిజిటల్ సంతకాలతో, దురుద్దేశంతోనే లాగిన్ చేశారు. పై అధికారులను అరెస్టు చేయకుండా కంటితుడుపు చర్యలా క్రిందిస్థాయి



ఉద్యోగులను అరెస్టు చేయడం సరైనది కాదు. సీఎంఓ లోని వసూల్ రాజా (మిస్టర్ 20శాతం)కు తెలియకుండా ఏ ఫైల్ కూడా ముందుకు నడవదు. అంతా ఆయన కనుసన్నల్లోనే నడుస్తుంది. వసూల్ రాజా అవినీతి సంపాదనపై దర్యాప్తు చేయడం కోసం ఇద్దరు రిటైర్డ్ పోలీసు అధికారులను మా పార్టీ నియమించింది. వసూల్ రాజాకి సంబంధించిన అవినీతి బాగోతం, తమిళనాడు రాష్ట్రంలో పూనమల్లి హైవేలో ఆయన కొన్న భూములు వివరాలు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఆయన, ఆయన బినామీల పేరిట కొన్న ఆస్తుల వివరాలు సేకరించేందుకు వారిని నియమించాం. సీఎంఓ ప్రమేయం లేకుండా దొంగతనంగా క్లియర్ చేసిన ఫైళ్ల వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. అవినీతి సామ్రాట్, వసూల్ రాజా, మిస్టర్ 20 శాతంగా పేరుపొందిన అధికారిని, సీఎంఓ నుంచి ముఖ్యమంత్రి తరిమేయాలి. ముఖ్యమంత్రికి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా బాధ్యత వహించి రాజీనామా చేయాలి. సీఎంఓలో జరిగిన అవినీతి బాగోతంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలి. సీఎంఓలో అవినీతి సూత్రధారిగా చెప్పబడుతున్న మామ ఎవరు.. ఎవరికి మామ అనే విషయమై ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## వైసీపీ రాళ్ళదాడి హేయమైన చర్య: మాజీ మంత్రి కోండ్రు

రాజాం (చైతన్యరథం): పుంగనూరులో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అనుచర వైసీపీ గూండాలు రాళ్ళ దాడిని ఖండిస్తూ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.చంద్రబాబు నాయుడు సభలకు అశేష జనవాహిని చూసి వైసీపీ ప్రభుత్వం ఓర్వలేక ఇలాంటి పైసాచిక ఆనందానికి తెరలేపుతున్నారని కోండ్రు మండిపడ్డారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో ఎక్కడచూసినా దాడులు అకృత్యాలు.ప్రశ్నించే వారిపై అక్రమకేసులు ఇదేనా ప్రభుత్వ సంక్షేమం అని ప్రశ్నించారు.ప్రజలు రాష్ట్రంలో జరిగే అకృత్యాలపై గమనిస్తున్నారన్నారు. ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం



వైఫాల్యాలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడటం వైసీపీ ప్రభుత్వం కు సిగ్గుందా అని అన్నారు.కనీసం రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులకు 25 శాతం కూడా నిధులు వెచ్చించలేని అసమర్థ సీఎం జగన్ మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. జగన్ సమర్థతతో సాగునీటి ప్రాజెక్టులు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు.ఈ సీఎం పాలనలో నీటిపారుదల రంగానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు.ఈ నాలుగేళ్లలో కోస్తాలో 96. రాయల సీమలో 102 తో సహా 198 ప్రాజెక్టులు ముందే మూతపడటం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశం పార్టీ పరిపాలనలో 23 ప్రాజెక్టులు పూర్తిచేసిన ఘనత చంద్రాబుదేనని కోండ్రు అన్నారు.భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వైసీపీ ప్రభుత్వం ను కోండ్రు హెచ్చరించారు.

# భగ్గుమన్న తెలుగుదేశం శ్రేణులు

## ఖాబడ్దార్ జగన్ రెడ్డి నీ అంతం ప్రారంభమైంది - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు పశ్చిమ (చైతన్యరథం) :టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తుండగా పుంగనూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులపై వైసీపీ రౌడీ ముకలు చేసిన దాడికి నిరసనగా గుంటూరు చుట్టుగుంట సెంటర్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) అధ్వర్యంలో నడి రోడ్డుపై బైటయించి నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉండగా, ఈ వైకాపా ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబు నాయుడు పర్యటనని అడ్డుకోవటం దారుణమని అన్నారు. జెడ్ ప్లస్ కేటగిరి కలిగిన బాబు పర్యటనలో పోలీసులు లారీని అడ్డంపెట్టి రాకుండా ఆపడం ఒక అనాగరిక చర్య అని మండిపడ్డారు.

## చంద్రబాబు కాన్వాయ్ పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

- మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు డిమాండ్



విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ల దాడిని చేయడం హేయమైన చర్య అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన వారిన అరెస్టు చేయాలని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు అగ్రహం వ్యక్తం చేశారు. అస్తవ్యస్తంగా తయారైన రాయలసీమ ప్రాజెక్టుల్లో ప్రభుత్వ తప్పులు ఎత్తు చూపుతున్నారనే అక్కసుతో దాడులకు వైసీపీ పాల్పడుతున్నారన్నారు. టీడీపీ నేతలను రెచ్చగొట్టేలా, వైసీపీ శ్రేణులను ప్రేరేపించడం దుర్మార్గమన్నారు.వైసీపీ శ్రేణులు అడ్డంగా పెట్టిన లారీని తీయాలని అడిగిన టిడిపి నేతలపై, పోలీసులతో లాఠీచార్జి చేయించడం దారుణమని నారాయణరావు ఖండించారు.

## చంద్రబాబు నాయుడు మీద దాడి రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్‌ల వైఫల్యం

- మాజీ మంత్రి నెట్టెం రఘురాం



విజయవాడ (చైతన్యరథం): టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటనలో వైయస్ఆర్సీపీ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం అగ్రహం వ్యక్త చేశారు. రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత మా నాయకుడు చంద్రబాబు నాయుడు మీద మా నాయకులు మీద కార్యకర్తలు మీద దాడి చేసిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. జడ్ కేటగిరి ఉన్న వ్యక్తి మీద ప్రతి పర్యటంలోనూ వైసీపీ అల్లరి మొక్కలు దాడి చేయడం రివాజుగా మారిపోయిందని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక మంత్రిగా కాకుండా బజార్ రౌడీ లాగా ప్రవర్తిస్తున్నాడన్నారు. 14 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పరిపాలించిన వ్యక్తిపై దాడి జరగడం అన్ని పార్టీలు ప్రజాసంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

## చంద్రబాబుపై రాళ్ళదాడి... ప్రజాస్వామ్య దేశానికి చీకటి రోజు..!

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమిలి (చైతన్యరథం) : రాష్ట్రంలో వైసీపీ నాయకుల తీరు ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేవిధంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు మండి పడ్డారు. రాష్ట్రానికి 14 ఏళ్ళు ముఖ్య మంత్రిగా విశిష్ట సేవలు అందించి, 40 ఏళ్ళు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, ఎటువంటి మచ్చలేని రాజకీయా లకు నాంది పలికిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అన్నమయ్య జిల్లా అంగళ్ళలో వైసీపీ గూండాలు రాళ్ళదాడి చేయడం ప్రజా స్వామ్యానికి చీకటిరోజని గంటా నూకరాజు అన్నారు.

## సైకో పాలనలో ఆంధ్రప్రదేశ్ రౌడీ రాజ్యంగా మారింది

- మాజీ ఎమ్మెల్యే ముద్దబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు (చైతన్యరథం): పెద్దిరెడ్డి రాసి పెట్టుకో వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అప్పుడు నీతి తప్పి రౌడీ మూకలుగా ప్రవర్తించిన వారిని మేము తరిమి తరిమి కొడతా మంటూ నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం వలస పల్లి గ్రామంలో కాడలతో నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ పుంగనూరులో చంద్రబాబుపై వైసిపి సైకో కార్యకర్తలు దాడి అమానుష్యమన్నారు. జెడ్ కేటగిరి భద్రత ఉన్న ప్రతిపక్ష నాయకుని పై వైసిపి రౌడీ మూకలు దాడికి దిగడం పూర్తిగా పోలీసుల వైఫల్యమే అన్నారు.సమీప భవిష్యత్తులోనే వైసీపీని తరిమికొడతామని అన్నారు.

పోలీసులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు.

## రాష్ట్రంలో రౌడీలా రాజ్యం నడుస్తుంది : దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): పుంగనూరులో టీడీపీ శ్రేణులపై వైసీపీ కార్యకర్తల రాళ్లదాడిని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో తెలుగుదేశం కార్యకర్తలు అనేకమంది తీవ్ర గాయాలపాలయ్యారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లాగా వైసీపీ గూండాలు వ్యవహరించడంతో పాటు, తెలుగు దేశం కార్యకర్తలపై భౌతిక దాడులకు తెగబడ్డారు. పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.మీరు ఎన్ని దాడులు చేసినా చంపిన, కారులను ధ్వంసం చేసినా మా బాధ్యత మేం నెరవేరుస్తామన్నారు.ఇంత విధ్వంసం జరుగుతున్నా పోలీసులు వారిని కట్టడి చేయకుండా చోద్యం చూశారని మండిపడ్డారు.

## అరాచక పాలనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదు

- విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు



గాజువాక (చైతన్యరథం) : రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా అరాచకమైన పాలనతో ప్రతిపక్షాలపై భౌతిక దాడులకు పాల్పడుతున్న జగన్మోహన్ రెడ్డి. పెద్దిరెడ్డి నాయకత్వంలో ఉన్న వైసిపి నాయకులు చరిత్రలో తగిన మూల్యం చెల్లించక తప్పదని విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. పాత గాజువాక జంక్షన్లో పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై జరిగిన రాళ్ల దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కిమిడి రామ్ మల్లిక్. మరియు అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీల గోవిందు తో కలిసి నిరసన కార్యక్రమం మరియు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మంత్రి పెద్దిరెడ్డి నీ తక్షణమే డిస్మిస్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగంతో వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అరాచకాలకు వేదిక మార్చారని అన్నారు. చంద్రబాబు నాయుడుతో జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని వారు డిమాండ్ చేశారు.

## చంద్రబాబు నాయుడు మీద పడిన ప్రతి రాయికి పోలీసు శాఖ సమాధానం చెప్పాలి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్



విజయవాడ పశ్చిమ (చైతన్యరథం): టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో వైసిపి గుండాల కవ్వింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మీద , మా పార్టీ కుటుంబ సభ్యుల మీద పడిన ప్రతి రాయికి పోలీసు శాఖ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వ తీరును ప్రజలు ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు ముక్త కంఠంతో ఖండించాలని కోరుతున్నామని పిలుపునిచ్చారు.

## దాడికి ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

- నియోజకవర్గ ఇంచార్జి బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం) : చిత్తూరు జిల్లా పుంగనూరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనపై రాళ్ల దాడి నిరసనగా పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమానికి బడేటి చంటి పిలుపునిచ్చారు. కావున అందుబాటులో ఉన్న క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక పవర్ పేట బడేటి క్యాంపు కార్యాలయం వద్దకు వెంటనే హాజరు కావలసిందిగా కోరుచున్నామని బడేటి చంటి అన్నారు.

## వైసీపీ అధికారానికి త్వరలో చెల్లుచీటి

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ఎన్నికలు ఇంకా ఎంతో దూరంలో లేవని త్వరలోనే మీ చీటీలు చిరిగిపోయే రోజులు వస్తున్నాయని అన్నిటికి మూల్యం చెల్లించుకోక తప్పదని శేషు హెచ్చరించారు. సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులపై ఒక ప్రతిపక్ష నేతగా ప్రజాస్వామ్యబద్ధంగా పర్యటిస్తున్న టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో వైసీపీ రౌడీమూకలు రాళ్లతో దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. పుంగనూరులో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యేలా టీడీపీ నేతలపై రాళ్లదాడి చేయడం, రెచ్చగొట్టేలా వ్యవహరించడం అత్యంత దారుణం అని అన్నారు.

## చంద్రబాబుపై దాడికి టీడీపీ నిరసన

- రాష్ట్ర టిడిపి కోశాధికారి మెంటే పార్థసారథి



భీమవరం (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పుంగనూరు పర్యటనలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్గీయులు చేసినరాళ్ల దాడి దౌర్జన్య కాండను నిరసిస్తూ భీమవరం పట్టణం ప్రకాశంచౌక్ సెంటర్లో టిడిపి నాయకులు కొవ్వొత్తులతో నిరసన తెలిపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర టిడిపి కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల రాష్ట్రవ్యాప్త చంద్రబాబు పర్యటన పుంగనూరులో టిడిపి నాయకులపై జరిగిన రాళ్ల దాడి మరియు జరిగిన విధ్వంసానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అతను వర్గీయుల కారణమని పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఇటువంటి సంఘటన భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పుంగనూరు దాడిని ఖండిస్తూ నసీర్ ఆధ్వర్యంలో నిరసన



గుంటూరు (చైతన్యరథం) : పుంగనూరు లో చంద్రబాబు, టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణుల దాడిని ఖండిస్తున్నామని మహమ్మద్ నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, టీడీపీ నాయకుల ప్రతి రక్తపు బొట్టుకు మూల్యం చెల్లించకతప్పదని, వైసీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారని, పోలీసులు లేకుండా రాజకీయం చేసి చూపిస్తే.. టీడీపీ పవర్ ఏంటో తెలుస్తుందని నసీర్ హెచ్చరించారు.



పుంగనూరు దాడిని ఖండిస్తూ కార్యకర్తలతో కలిసి కాగడాల ప్రదర్శన చేపట్టిన కొల్లు రవీంద్ర

## జగన్న కాలనీలలోని ఇళ్ళను పరిశీలించిన బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం) : నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఏలూరు కోడేలు లోని జగనన్న కాలనీలో నిర్మాణ దశలో ఉండి ఆగిపోయిన ఇళ్లు, బీటలు బారిన గోడలు పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఏలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. ఆయన మాట్లాడుతూ.. నాణ్యత నిర్మాణం లేని ఇళ్లను కట్టి ప్రజల ప్రాణాల మీదకు తెచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం ఈ నిర్మాణాలను వెంటనే ఆపి, ఎలక్షన్ ముందు లబ్ధిదారులకు హామీ ఇచ్చిన విధంగా నాణ్యతతో కూడిన ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు ఇవ్వాలని బడేటి చంటి డిమాండ్ చేశారు.

## ఇంటింటి బూత్ సర్వే చిత్తశుద్ధితో జరగడం లేదు

- బూత్ లెవెల్ అధికారులు ఎన్నికల విధులను పూర్తిగా నిర్వర్తించడం లేదు
- సర్వర్ ఇబ్బందులను అధిగమించాలి



రెడ్డిగూడెం (చైతన్యరథం) : మండలంలో 47 బూత్‌లలో ఇంటింటి సర్వే చిత్తశుద్ధితో జరగడం లేదని, బిఎల్వోలు బాధ్యతలను విస్మరించారని, ఎన్నికల విధులను నిర్వర్తించడంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 సెక్షన్ 31,32 ప్రకారం చర్యలు తీసుకోవాలని రెడ్డిగూడెం మండల తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

## పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట (చైతన్యరథం) : టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న, టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 396వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 739 మంది కడుపునిండా భోజనం చేశారు. షేక్ ముంతాజ్ బేగం పేరున వారి తమ్ముడు గారైన షేక్ అల్తాఫ్ మోహిద్దీన్ , ఎస్.కె మొహిద్దిన్ పందాయిటి), అల్తాఫ్ గార్డెన్ అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, రేపాల మోహనరావు, షేక్ జాఫర్, హుస్సేన్, షేక్ అసుదుల్లా, షేక్ అన్వర్ ,షేక్ నాగుల్ మీరా, షేక్ అస్లాం, గొట్టే నాగరాజు అధ్వర్యంలో ప్రారంభించారు.

# ఓటర్ వేరిఫికేషన్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

- తూర్పు టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం
- ఓటర్ వేరిఫికేషన్‌లో తప్పులు లేకుండా చూడాలి
- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు



విజయవాడ తూర్పు (చైతన్యరథం) : ఓట్లు కాపాడు కునేందుకు బూత్ కన్వీనర్లు జాగ్రత్తగా వ్యవహరించి ఓటర్ వెరిఫికేషన్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఆటోనగర్‌లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో అనూహ్యమైన తీర్పు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. దాని అనుగుణంగా తెదేపా వారి బూత్ ఏజెంట్లు అందరూ కూడా బూత్ లెవల్ ఆఫీసర్లతో తప్పని సరిగా ఓటర్ వెరిఫికేషన్లో పాల్గొని ఎటువంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యునిట్ ఇన్చార్జీలు, క్లస్టర్ ఇన్చార్జీలు బూత్ ఏజెంట్ల తో సంప్రదించి, ఏరోజుకారోజు జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్లో వచ్చిన పిర్యాదు లను తెలుసుకుని నియోజకవర్గ పార్టీ కార్యాలయంకు తెలియజేయాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్లో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా, బూత్ ఆఫీసర్లు సక్రమంగా వెరిఫికేషన్ చేయకపోయినా వెంటనే పార్టీ కార్యాలయంకు తెలియజేస్తే దానిపై తాము ఉన్నత అధికారులకు పిర్యాదులు చేస్తామని చెప్పారు. బూత్ ఏజెంట్లు అందరూ కూడా టెలిగ్రామ్ బాట్ యాప్ను ఇన్స్టాల్ చేసుకుని ఆ బాట్లో రోజువారి ఓటర్ వెరిఫికేషన్ పనితీరును నమోదు చేయాలని చెప్పారు. ఇక నుంచి నెలకు రెండు సార్లు సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని 2, 3 4 తారీఖులలో ఒకసారి 17, 18, 19 తారీఖులలో ఒకసారి జరుగుతుందని ఈ సమావేశంలో మీ డివిజన్లలోని సమస్యలతో పాటు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వాటిని ఆ సమావేశంలో తెలియజేస్తే రాష్ట్ర పార్టీకి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో యలమంచిలి గౌరంగ బాబు, ఎస్. ఫిరోజ్, చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, రత్నం రమేష్, పేరేపి ఈశ్వర్లతో పాటు పలువురు సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బొల్లినేని సమక్షంలో టీడీపీలోకి చేరిన ఎస్సీ కాలనీవాసులు

కొండాపురం(చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోకు ఆకర్షితులై శుక్రవారం కలిగిరి క్యాంప్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు సమక్షంలో కొండాపురం మండలం గొట్టి గుండాల పాలెం ఎస్సీ కాలనీ వైసీపీ కి చెందిన 30 కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షులు మామిళ్లపల్లి ఓంకార్, గ్రామ పార్టీ అధ్యక్షులు వింజం చెన్నకేశవులు అధ్వర్యంలో పదర్ల ప్రభుదాస్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పేద ప్రజల కోసం వారి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంటుందని బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. వీరి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు స్వర్ణ కొండయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య, క్లస్టర్ ఇంచార్జీ చెరుకూరి వెంకటాద్రి నాయుడు, సువర్ణమ్మ, పదర్ల కల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అధ్వానంపై ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ చేసిన బొండా

విజయవాడ (చైతన్యరథం) : సెంట్రల్ నియోజకవర్గంలో 30 డివిజన్ గద్దె వెంకటరామయ్య నగర్, దావు బుచ్చయ్య కాలనీ నందు అధ్వానంగా తయారైన రోడ్లు, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టి ఇప్పటికి పూర్తి కాని రోడ్లను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరావు సందర్శించి ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరావు మాట్లాడుతూ... 2014 నుంచి 2019 మధ్యకాలంలో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద నుండి 400 కోట్ల రూపాయలను మంజూరు చేపించుకొని అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఈ వైస్సార్సీపి ప్రభుత్వం వచ్చినాక కొత్త రోడ్లు వేయలేదు సరి కదా



ఉన్న రోడ్లను బాగు చేపించలేని అసమర్థమైన స్థితిలో ఈ ప్రభుత్వం, ఈ శాసనసభ్యులైన మల్లాది విష్ణు ఉన్నారని విమర్శించారు.

## దొంగ ఓట్లతో అధికారంలోకి రావాలని చూస్తున్న జగన్ ప్రభుత్వం

- టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి వికాస్ హరికృష్ణ



కడప ( చైతన్యరథం) : నగరం 45వ డివిజన్లోని 39వ బూతులో ఉదయం బి.ఎల్.ఓ తో కలిసి బి.ఎల్.ఏ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ ఓటర్ వెరిఫికేషన్ లో పాల్గొనడం జరిగింది... ఈ 39వ బూత్ లో బాలాజీ నగర్ లోని డోర్ నెంబర్ : డబ్ల్యూ-10-319 లో 39 ఓట్లను నమోదు చేసి ఓటర్ వెరిఫికేషన్‌లో ఆ డోర్ నెంబర్ లో 2 ఓట్లు మాత్రమే నిజమైన ఓట్లుగా మిగిలిన 37 ఓట్లు దొంగ ఓట్లుగా గుర్తించడం జరిగింది.. అలాగే డోర్ నెంబర్ డబ్ల్యూ-10-320 లో కూడా 13 ఓట్లగాను 3 ఓట్లు మాత్రమే నిజమైన ఓట్లుగా మిగిలిన 10 ఓట్లు దొంగ ఓట్లుగా గుర్తించడం జరిగింది.. వైస్సార్సీపీ ప్రభుత్వం ఇలా దొంగ ఓట్లతో ఇలా అడ్డదారులో అధికారం లోకి రావాలని చూస్తుంది.. కావున కడప రిటర్నింగ్ అధికారి ఈ దొంగ ఓట్ల పై పూర్తి విచారణ జరిపి వాటిని తొలగించి తగిన చర్యలు తీసుకోవా ల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని వికాస్ హరికృష్ణ అన్నారు.

## వైసీపీ పాలనలో మహిళల ఆర్థికపరిస్థితి అధోగతి : సుంకర పావని



కాకినాడ (చైతన్యరథం) : మహిళలు ఆర్థికంగా స్థిరపడాలంటే తెలుగుదేశంతోనే సాధ్యమని మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ అన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించిన "మహిళా శక్తీ" తో భవిష్యత్తు గ్యారెంటీపథకాల ప్రచారంలో భాగంగా కాకినాడ 31,34వ డివిజన్ల నందు బ్యాంకు పేట, పోలీస్ లైన్‌నందు ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేస్తూ సిలిండర్ల నమూనాలు వినూత్నంగా ప్రదర్శిస్తూ వారికీ మహిళా శక్తీ పథకాలను సుంకర పావని వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళలు వంట చేయాలంటే గ్యాస్ సిలెండరు రూ.1200 కొనే పరిస్థితి లేదని కట్టెల పొయ్యలు మాత్రమే దిక్కుఅని మహిళలు గగ్గోలు పెడుతున్నారని వంటగదిలో కుడా మహిళలకు కన్నీరు తప్పటం లేదని సుంకర పావని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రతి గృహిణికి సంవత్సరానికి 3 సిలెండర్లు ఉచితంగా ఇస్తారని, ఈ పథకం వలన గృహిణులకు ఎంతో ఊరటనిస్తుందని పావని తెలియజేసారు. ప్రతి కుటుంబానికి అన్ని పథకాల ద్వారా సంవత్సరానికి రూ1,22,000 లబ్ధి పొందే అవకాశం ఉందని, ఏదైనప్పటికీ మహిళలు ఆర్థికంగా స్థిరపడాలంటే తెలుగుదేశం తో నే సాధ్యమని సుంకర పావని అన్నారు.

## ఈ నెల7న పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్న చంద్రబాబు

- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన బొరగం శ్రీనివాసులు



పోలవరం (చైతన్యరథం) : సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వ తేదీన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. ప్రాజెక్టు సందర్శన అనంతరం చంద్ర బాబు నిర్వాసితులతో సమావేశం అవుతారని ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్, పర్యటన వివరాలు తదితర అంశాలపై టీడీపీ నేత రవియాద్ తో కలిసి బొరగం చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పారేపల్లి రామారావు, మొగపర్తి సాంబాబు, తెలుగురైతు నియోజకవర్గం అధ్యక్షులు కుంచె దొరబాబు, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపు

**- శ్రేణులకు యరపతినేని శ్రీనివాస్ సూచన**



**గురజాల (చైతన్యరథం) :** యువగళం పాదయాత్రను నియోజకవర్గంలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం గురజాల నియోజకవర్గం, దాచేపల్లి టౌన్‌లోని సిపిఐ కళ్యాణమండపం నందు దాచేపల్లి మండల టీడీపీ సర్వసభ్య సమావేశంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆగస్టు 8వ తేది నుంచి గురజాల నియోజవర్గంలో జరగబోయే నారా లోకేష్ "యువగళం పాదయాత్ర" కు అందరూ సిద్ధమవ్వాలని, పాదయాత్రను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో మహాశక్తి చైతన్యరథం కార్యక్రమం

**- జెండా ఊపి ప్రారంభించిన కర్రోతు బంగ్రారాజు, మహంతి చిన్నంనాయుడు**



**నెల్లిమర్ల (చైతన్యరథం):** నగర పంచాయతీ జరజపుపేట గ్రామంలోని పార్లమెంట్ మహిళ అధ్యక్షులు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమాన్ని, చైతన్య రథానికి జెండా ఊపి నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డెంకాద మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ రావు,మాజీ జెడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు ,నగర పంచాయతీ టిడిపి అధ్యక్షులు బైరెడ్డి లీలావతి ,పార్లమెంట్ కార్యదర్శి లంక అప్పలనాయుడు ,నెల్లి మర్ల నియోజకవర్గం మహిళ అధ్యక్షులు చిల్ల పద్మ, నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ , ఆ గ్రామ టిడిపి నాయకులు కాళ్ళ సత్యవతి ,కింతాడ కళావతి, కాళ్ళ రాజశేఖర్, మద్దిల శ్రీను(20వ వార్డు ఇంచార్జి), పోలు బోతు సత్యనారాయణ సుమారుగా 450 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ ఆరు సూత్రాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- అమలాపురం పార్లమెంటు ఇంచార్జి హరీష్ బాలయోగి**



**పి.గన్నవరం (చైతన్యరథం) :** రానున్న రోజుల్లో ప్రజల్లోకి భవిష్యత్తుకు గ్యారంటీ ఆరు సూత్రాలను బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తామని అమలాపురం పార్లమెంటు ఇంచార్జి హరీష్ బాలయోగి అన్నారు.ఎ.జీ రోడ్డులో వున్న లక్ష్మి కనకదుర్గ అలయంలో పూజలు నిర్వహించి, మహాశక్తి చైతన్యరథం యాత్రా కార్యక్రమాన్ని హరీష్ బాలయోగి ప్రారంభించారు. పి.గన్నవరం నియోజకవర్గంలో నాయకులతో, కార్యకర్తలతో కార్యక్రమం కోలా హలంగా సాగింది. జీఎంసీ హరీష్ బాలయోగి ప్రతి ఇంటికి వెళ్లి మహాశక్తి పథకం వలన మహిళలకు ఎంత సహాయం అందుతుందో వివరించామని అన్నారు. ఇకపై ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక స్వాతంత్రం రానుందని, ప్రతీ స్త్రీ తన స్వశక్తితో జీవనం సాగించేలా ఈ పథకాన్ని శ్రీ నారా చంద్రబాబు నాయుడు రూపొందించినట్టు తెలిపారు. మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు సూత్రాలు ప్రజల భవితకు అన్ని విధాలా సహాయ పడతాయని అన్నారు.

### నిర్విరామంగా ప్రత్తిపాటి ఫౌండేషన్

# 'అన్న క్యాంటీన్ల' సేవలు




**చిలకలూరిపేట (చైతన్యరథం) :** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. స్థానిక గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్టీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రెండు అన్న క్యాంటీన్ల ద్వారా నిత్యం పేదలకు, వలస కార్మికులకు, యాచకులకు నాణ్యమైన, రుచికంమైన భోజనాలు అందిస్తున్నారు. రెండు అన్న క్యాంటీన్లకు నిరుపేదల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 61వ రోజు రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 970 మందికి భోజన వసతి కల్పించారు. పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్లు... స్థానికుల మన్ననలు పొందుతున్నాయి. పేదోడికి పట్టెడన్నం పెడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సేవలను చిలకలూరిపేట పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. రెండు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. శుక్రవారం రెండు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయ్ శంకర్ సింగ్, తదితరులు పాల్గొని స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించారు.

## పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన జ్యోతుల నెహ్రూ



**- ఈనెల ఎనిమిదో తేదీన చంద్రబాబు పరిశీలన పర్యటన ఖరారు కానున్నది**

**- ఏర్పాట్లు పర్యవేక్షించిన జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట (చైతన్యరథం) :** రామవరం గ్రామంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఫేజ్ 2 ను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు ఈనెల 8వ తేదీన ఈ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించడానికి పర్యటన ఖరారు కానుందని అందులో భాగంగా రైతులతో కలిసి మేము ఎత్తిపోతల పథకాన్ని సందర్శించామని ఆయన అన్నారు. గోదావరి నీటిని ఏలేరుకు అనుసంధానం చేస్తూ గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు 1800 కోట్ల రూపాయలతో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నిర్మించడం జరిగిందని కానీ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఒక్కరోజు కూడా పనిచేయలేని పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. ఇటు ఏలేరు పరివాహక ప్రాంత రైతులకు అటు విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి విశాఖ నగరవాసులకు దాహార్తి తీర్చాలని ఉద్దేశంతో గోదావరిని ఏలేరు నదిని అనుసంధానం చేస్తూ ఏలేరు ప్రాజెక్టులోకి సమృద్ధిగా నీరు చేరాలని సంకల్పంతో ప్రాజెక్టు నిండుకుండలా ఉండాలని ఉద్దేశంతో చంద్రబాబు ఈ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొస్తే, ఈ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలుగా ఈ యొక్క ఎత్తిపోతల పథకాన్ని మరుగున పెట్టాడని, రైతు పక్షపాతిని అని చెప్పుకునే ఈ జగన్ రెడ్డి స్విచ్ వేస్తే పనిచేసే ఈ ఎత్తిపోతల పథకానికి ఇప్పటికైనా బటన్ నొక్కి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని లిఫ్ట్ చేయించి ఏలేరుకు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, కొత్త కొండబాబు, మండపాక వెంకటాచలం బొల్లి నాగేశ్వరరావు, మన్యం వీరన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఎన్టీఆర్ గ్రంథాలపై సమాలోచన కార్యక్రమం

**- పత్రికా ప్రకటన విడుదల చేసిన పల్లా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం (చైతన్యరథం):** దస్పల్ల హోటల్ వేదిక హాల్ లో ఎన్. టీ. ఆర్ శతజయంతి వేడుకల సందర్భంగా స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ మరియు వెబ్సైట్ కమిటీ రూపొందించిన 3 గ్రంథాలపై సమాలోచన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తేదీ 06-08-2023 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విశాఖపట్నం హోటల్ దసపల్లా, వేదిక హాల్‌లో నిర్వహించబడుతుందని విశాఖపట్నం పార్లమెంటరీ నియోజవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పత్రికా ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని పుస్తకాల్లో పొందుపరచిన అంశాలపైన, ఎన్.టీ.రామా రావు పరిపాలనలో జరిగిన చారిత్రక సంఘటనలు, అభివృద్ధి, సంక్షేమంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు పాల్గొంటారని, ఎన్. టీ. ఆర్ తనయుడు రామకృష్ణ , టీ డీ జనార్దన్ , చైర్మన్, ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ మరియు వెబ్సైట్ కమిటీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేసారు.

## మాడుగుల నియోజకవర్గంలో అధ్వానంగా తయారైన రోడ్ల దుస్థితి

**- బోయిల కింతాడ నుండి కలిగొట్ల వెళ్లే రోడ్డు గుంటల మయం**

**- వెంటనే రోడ్లు బాగు చేయాలని పివిజి కుమార్, సత్యవతి డిమాండ్**

**మాడుగుల (చైతన్యరథం) :** దేవరాపల్లి మండలంలో, అద్వానంగా ఉన్న బోయిల కింతాడ నుండి కలిగొట్ల వెళ్లే రోడ్డును మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పివిజి కుమార్ మాట్లాడుతూ స్థానికంగా ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అయినా సరే నియోజకవర్గంలో రోడ్లు ఎక్కడ బాగు చేయలేని పరిస్థితి ఉంది. ఇలాంటి దుర్భరమైన రోడ్ల పైన ప్రయాణించటం వలన చాలామంది రోడ్డు ప్రమాదాలు గురై చని పోతున్నారని, ఇదేనా వైసీపీ ప్రభుత్వం చేసే అభివృద్ధి వికేంద్రీకరణ అని సూటిగా ప్రశ్నించారు. అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి పాలు పర్తి సత్యవతి మాట్లాడుతూ.. ఇవి రోడ్ల లేదంటే చేపల చెరువుల అని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ని, స్థానిక ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నా మన్నారు. అంతేకాకుండా ఈ రోడ్లు చెరువులని తలపించే విధానంగా ఉన్నాయని ఆ గొయ్యిలలో చేపలు పెడుతూ నిరసన తెలిపారు. వెంటనే ఈ రోడ్లను బాగు చేయాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దొగ్గ దేముడునాయుడు, అనకాపల్లి పార్లమెంట్ బీసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొమార బాబురావు, రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింతా సాంబమూర్తి, నియోజకవర్గ రైతు విభాగ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కడిమి నాగేశ్వరరావు, మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొబ్బిలి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



అది 'ఇండియా' కూటమి కాదు..

## వారికి కొత్త పేరు చెప్పిన మోదీ

- విపక్ష కూటమిని గమాండియా అని పిలవాలన్న మోదీ
- ఈ పదానికి హిందీలో గర్వం లేదా అహంకారం అని అర్థం
- పాత రికార్డును తొలగించుకోవడానికే ఇండియా అని రీబ్రాండ్ చేసుకున్నారని విమర్శ



ఢిల్లీ: విపక్ష ఇండియా కూటమిపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. అది 'ఇండియా' కాదు.. 'గమాండియా' అని విమర్శించారు. హిందీలో గమాండియా అంటే గర్వం లేదా అహంకారం అని అర్థం. ఇండియా పేరుపై ఇటీవల మోదీ వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. వారి పాత రికార్డు నుంచి బయట పడేందుకు యూపీఏను ఇండియాగా రీబ్రాండ్ చేసుకున్నారని ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎద్దేవా చేశారు. దేశం మీద ఉన్న భక్తితో వారు ఇండియా అనే పేరు పెట్టుకోలేదని... దేశాన్ని దోచుకోవాలనే లక్ష్యంతో ఆ పేరు పెట్టుకున్నారని దుయ్యబట్టారు. మరోవైపు ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... ఎన్డీయే - ఇండియా మధ్య పోటీ అంటే... మోదీ - ఇండియాకు మధ్య జరిగే పోటీ అని చెప్పారు. ఇండియాకు వ్యతిరేకంగా ఎవరైనా నిలబడితే ఎవరు గెలుస్తారనే విషయం అందరికీ తెలుసని అన్నారు.

## మార్గదర్శి కేసులో ఏపీ ప్రభుత్వానికి షాకిచ్చిన సుప్రీంకోర్టు

- ప్రభుత్వ విన్నపాన్ని తిరస్కరించిన సుప్రీంకోర్టు
- న్యాయపరిధి అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచన



ఢిల్లీ: మార్గదర్శి చిట్ ఫండ్స్ కేసులో ఏపీ ప్రభుత్వానికి నిరాశ ఎదురైంది. ఈ సంస్థకు చెందిన కేసులను తెలంగాణ హైకోర్టు నుంచి ఏపీకి బదిలీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేసు న్యాయపరిధి అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది. మరోవైపు మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్‌పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకూడదంటూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. కేసును విచారించి తీర్పును వెలువరించే స్వేచ్ఛను తెలంగాణ హైకోర్టుకే వదిలేస్తూ జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పును వెలువరించింది.

## పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం

**లోక్‌సభలో మూడు బిల్లుల ఆమోదం**

న్యూఢిల్లీ: పార్లమెంటులో వాయిదాల పర్వం శుక్రవారం కూడా కొనసాగింది. మణిపూర్‌లో హింసపై ప్రధాని మాట్లాడాలనే డిమాండ్‌పై ప్రతిపక్షాలు నిరసన కొనసాగించడంతో, పార్లమెంటుల ఉభయ సభల్లో గందరగోళం చెలరేగింది. వాయిదాలు, గందరగోళం మధ్యనే లోక్‌సభలో రెండు బిల్లులను అధికార పక్షం ఆమోదింపజేసుకుంది.

రాజ్యసభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులు మణిపూర్ అంశాన్ని లేవనెత్తగా, రాజస్థాన్‌లో 14 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనపై చర్చించాలని అధికార పక్షం సభ్యులు పట్టుబట్టారు. రాజస్థాన్‌లో జరిగిన దారుణాలపై చర్చించడానికి 176 నిబంధన కింద నోటీసు ఇచ్చారు. దీనిపై చర్చ జరగాలని అధికార పక్షం సభ్యులు నినాదాలు చేయగా, రాజస్థాన్ అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తాలని ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సూచించారు. నిరసనల మధ్య ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా సభలో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది. లోక్‌సభ ఉదయం ఒకసారి వాయిదాపడి మధ్యాహ్నం తిరిగి ప్రారంభమైన తర్వాత, ప్రతిపక్షాల నినాదాల మధ్యనే మూడు బిల్లులను అధికార పక్షం ఆమోదింపజేసుకుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్- ఐఐఎం (సవరణ) బిల్లు - 2023, ఇంటర్-సర్వీసెస్ ఆర్గనైజేషన్స్ (కమాండ్, కంట్రోల్ అండ్ డిసిప్లైన్) బిల్లు -2023ను, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లులను లోక్‌సభ ఆమోదించింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు కేవలం ఆరు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, మణిపూర్ అంశంపై నెలకొన్న ప్రతిష్టంభన తొలగించేందుకు శుక్రవారం ప్రయత్నాలు జరిగాయి. రాజ్యసభలో, ఈ అంశంపై ముందుగా నిర్ణయించిన తీర్మానం కింద రూల్ 176 కింద చర్చకు ఇరుపక్షాలు అంగీకరించాయి. సభలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరుపై ప్రతిపక్షం మొండిగా ఉంది.

## రాహుల్ గాంధీకి ఊరట - రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే

- దిగువ కోర్టు శిక్షకు కారణాలు వివరించలేదు
- రాజకీయ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు
- లోక్‌సభ సభ్యునిగా రాహుల్ కొనసాగే అవకాశం



న్యూఢిల్లీ (చైతన్యరథం): 'మోదీ ఇంటిపేరు' పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ గుజరాత్ దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై దేశ సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం స్టే ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 23న రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ సూరత్ కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత.. మరసటి రోజే లోక్‌సభ సచివాలయం ఆయనపై ఎంపీగా అనర్హత వేటు వేసింది.

చట్టం ప్రకారం..రెండేళ్లు లేదా అంతకన్నా ఎక్కువ రోజులు జైలు శిక్ష పడిన వ్యక్తి రాజ్యాంగ పదవికి అనర్హులవుతారు. శిక్షాకాలంతో పాటు మరో ఆరేళ్లు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఉండదు. ఇప్పుడు శిక్ష అమలుపై సుప్రీం స్టే ఇవ్వడంతో.. రాహుల్ గాంధీ తిరిగి ఎంపీగా కొనసాగే అవకాశం ఉంది. అయితే సుప్రీం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు లోక్‌సభ సచివాలయం వెల్లడిరచాల్సి ఉంటుంది. అదే సమయంలో రాహుల్‌పై విధించిన అనర్హత వేటును ఎత్తివేస్తున్నట్లు మళ్లీ నోటిఫికేషన్‌ను జారీ చేయాల్సి ఉంటుంది. 2019ఎన్నికల్లో కర్నాటకలోని కోలార్‌లో జరిగిన ప్రచార సభలో 'దొంగలందరి ఇంటి పేరు మోదీ అనే ఉంటోందని' రాహుల్ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్‌కు చెందిన ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు రాహుల్ దోషి అని తీర్పు చెప్తూ, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పుకు వ్యతిరేకంగా సెషన్స్ కోర్టుకు, తరువాత గుజరాత్ హైకోర్టుకు వెళ్లినప్పటికీ రాహుల్‌కు ఉపశమనం లభించలేదు. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు శుక్రవారం ఆయనకు ఉపశమనం కల్పించింది. దోషిగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పును తాత్కాలికంగా నిలిపేసింది.

ట్రయల్ కోర్టు జడ్జి ఈ కేసులో రాహుల్‌కు చట్ట ప్రకారం విధించదగిన గరిష్ఠ శిక్షను విధించారని, దానికి కారణాలు వివరించలేదని, శిక్షా కాలం కనీసం ఒక రోజు తగ్గినా, లోక్‌సభ సభ్యత్వానికి అనర్హత వేటుపడి ఉండేది కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రాహుల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సరైనవి కాదనడంలో ఎలాంటి సందేహం లేదని, ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి బహిరంగంగా మాట్లాడేటపుడు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపింది.

లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడిగా చేయడం వల్ల పర్యవసానాలు కేవలం ఓ వ్యక్తిని మాత్రమే ప్రభావితం చేయవని, అ ప్రభావం ప్రజలపై కూడా ఉంటుందని స్పష్టం చేసింది. రాహుల్ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తూ, రాహుల్ నిర్దోషిగా విడుదల కావడానికి, పార్లమెంటుకు హాజరవడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇదే చివరి అవకాశమని తెలిపారు. ఈ విషయమై గుజరాత్ హైకోర్టు తీర్పును 66 రోజులపాటు రిజర్వు చేసిందని, ఆయన దోషి అనే తీర్పు కొనసాగుతున్నందువల్ల ఆయన రెండు పార్లమెంటు సమావేశాలకు హాజరుకాలేకపోయారని తెలిపారు. పరువు నష్టం కేసు దాఖలు చేసిన పూర్ణేశ్ మోదీ అసలు ఇంటి పేరు మోదీ కాదని, ఆయనే చెప్పారని, సింఘ్వీ తెలిపారు. ఆయన మోధ్ వానికా సమాజానికి చెందినవారని చెప్పారు. రాహుల్ ప్రస్తావించిన పేరుగల వారిలో కనీసం ఒక్కరైనా ఆయనపై దావా వేయలేదని గుర్తు చేశారు. దావా వేసేవారు కేవలం బీజేపీ ఆఫీస్ బేరర్లే కావడం ఆసక్తికరమైన విషయమని సింఘ్వీ అన్నారు.

దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, రాహుల్ గాంధీకి నేరపూరిత చరిత్ర ఉందని ట్రయల్ కోర్టు ప్రస్తావించింది కదా? అని ప్రశ్నించింది. దీనికి సింఘ్వి బదులిస్తూ, 13 కేసులను ప్రస్తావించారని, కానీ వాటిలో ఏ కేసులోనూ ఆయన దోషి అని తీర్పు రాలేదని చెప్పారు. ఈ కేసులను చూపించి, ఆయనకు నేరపూరిత చరిత్ర ఉందని ఎలా చెప్పగలరని ప్రశ్నించారు. కేసులన్నిటినీ బీజేపీ కార్యకర్తలే దాఖలు చేశారన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సమాజానికి వ్యతిరేకంగా చేసినవి కాదన్నారు. కిడ్నాప్, రేప్, మర్డర్ వంటి నేరాలు కాదన్నారు. అయినప్పటికీ గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్ష విధించారన్నారు. ఇదినైతిక పతనానికి సంబంధించిన నేరం ఎలా అవుతుందని ప్రశ్నిందారు. ఇటువంటి కేసుల్లో రెండేళ్ల జైలు శిక్ష విధించిన కేసు ఏదీ లేదన్నారు. తాను నేరం చేయలేదని, సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును, విధించిన శిక్షను నిలిపేయాలని రాహుల్ గాంధీ బుధవారం సుప్రీం కోర్టును కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పాల్గొనడానికి తనకు అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు సుప్రీంకోర్టులో విచారణపూర్తయి రాహుల్ నిర్దోషి అని కోర్టు ప్రకటిస్తే.. లేదా రాహుల్ శిక్షా కాలాన్ని 2 ఏళ్ల కంటే తక్కువ చేస్తే.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ పోటీ చేసేందుకు వీలుంటుంది.ఆగస్టు 11వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు కొనసాగను న్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరం.

## హర్యానాలో అల్లర్లలో పాల్గొన్న వాళ్లకు 'బుల్డోజర్' ట్రీట్‌మెంట్..



- 250కి పైగా గుడిసెల కూల్చివేత!
- హర్యానాలోని నుహ్ జిల్లాలో ఇటీవల అల్లర్లకు కారణమైన నిందితులపై చర్యలకు దిగిన రాష్ట్ర ప్రభుత్వం
- అక్రమంగా నిర్మించిన నిందితుల గుడిసెల కూల్చివేత
- రాళ్లదాడులు, దుకాణాల లూటీల్లోనూ వీళ్ల హస్తం ఉందన్న అధికారులు

హర్యానా: హర్యానాలోని నుహ్ జిల్లాలో ఓ వర్గం చేపట్టిన యాత్రను మరోవర్గానికి చెందిన యువకులు అడ్డుకోవడంతో అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా ఘర్షణలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అల్లర్లకు కారణమైన నిందితులపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. నుహ్ జిల్లాలోని తవురులో అక్రమంగా నిర్మించిన 250దాకా గుడిసెలను అధికారులు తొలగించారు. శుక్రవారం ఈ మేరకు భారీ ఎత్తున పోలీస్ దళాలను అక్కడ బందోబస్తులో ఉంచారు. బంగ్లాదేశ్ నుంచి గత నాలుగేళ్లలో చాలా మంది వలస వచ్చారని, ఇక్కడ స్థలాలను కబ్జాచేసి గుడిసెలను నిర్మించుకున్నారని అధికారులు చెబుతున్నారు. వీరంతా అల్లర్లలో పాల్గొన్నారని వెల్లడిస్తున్నారు. రాళ్లదాడులు, దుకాణాల లూటీల్లోనూ వీళ్లహస్తం ఉందని పేర్కొంటున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించామని అధికారులు చెప్పారు. దాడులు చేసినవారి ఫొటోలు, వీడియోలను రిలీజ్ చేశారు. మరో వైపు నల్హార్ గ్రామంలోనూ కూల్చివేతలు జరిగాయి. భారీ సంఖ్యలో వాహనాలు దహనమైన ఈ గ్రామంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేశారు.

పంజాబ్ రాజ్‌భవన్లో

## టమాటాలకు నో ఎంట్రీ

**సాధారణ ప్రజలు సైతం టమాటలను వినియోగించొద్దని గవర్నర్ పిలుపు**



పంజాబ్: టమాటా ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ.. పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ పురోహిత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన అధికారిక నివాసమైన రాజ్ భవన్లో టమాటాల వినియోగంపై తాత్కాలికంగా నిషేధం విధించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన పంజాబ్ గవర్నర్.. సాధారణ ప్రజలు సైతం టమాటాలను వినియోగించొద్దని పిలుపునిచ్చారు. టమాటాల ధరల పెరుగుదలతో ప్రజలు అనుభవిస్తున్న బాధలను తాను అర్థం చేసుకోగలనని తెలిపారు. అందుకోసమే కొన్ని రోజుల పాటు టమాటాల వినియోగాన్ని పౌరులు తగ్గించుకోవాలని ఆయన సూచించారు. "టమాటా ధరలు భారీగా పెరగడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకు నేను చాలా చింతిస్తున్నాను. ప్రజలకు నా సానుభూతి తెలుపుతున్నాను. ధరలు తగ్గే వరకు ప్రజలంతా టమాటాలకు దూరంగా ఉండండి. మనం టమాటాలను తక్కువగా వినియోగిస్తే డిమాండ్ తగ్గి.. ధరలు తామంతటవే దిగి వస్తాయి." అని గవర్నర్ సూచించారు. ప్రస్తుతం పంజాబ్లో కిలో టామాటా ధర రూ.200-220 వరకు ఉంది. రానున్న రోజుల్లో వీటి ధర దాదాపు రూ.300 వరకు పెరగవచ్చని అక్కడి వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

# రష్యా ఓడరేవుపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి



మాస్కో : మొదటిసారిగా రష్యాకు చెందిన నోవోరోసిస్క్ ఓడరేవు వద్దనున్న అర్మీ షిప్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి పాల్పడింది అని అన్నారు. ఈ దాడి నేపథ్యంలో పోర్టులో కార్యకలాలు తాత్కాలికంగా నిలిపివేశారు. దాడి జరిగిన విషయాన్ని నోవోరోసిస్క్ ఓడరేవులో క్రూడ్ ఆయిల్ టర్మినల్‌ను నిర్వహించే కాస్పియన్ పైప్‌లైన్ కన్సార్టియం వెల్లడించింది. నోవోరోసిస్క్ ఎమర్జెన్సీ సర్వీసు బృందాలు కూడా ఈ ఘటనను ధ్రువీకరించాయి. నల్లసముద్రంలో రష్యా ఎగుమతులకు ఈ పోర్టు అత్యంత కీలకమైంది. ఈ పోర్టులోనే కాస్పియన్ పైప్‌లైన్ కన్సార్టియం... క్రూడ్ ఆయిల్‌ను ట్యాంకర్లలో నింపుతుంటుంది. క్రూడ్ ఆయిల్ షిప్స్‌కు రక్షణగా ఉన్న అర్మీ షిప్స్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసిందని రష్యా ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడిని తమ సైన్యం తిప్పికొట్టిందని, ఉక్రెయిన్ 'డ్రోన్‌ను పేల్చేసిందని చెప్పింది. ఇటీవల క్రిమియాపైకి వచ్చిన 10 ఉక్రెయిన్ డ్రోన్లను కూడా తాము కూల్చేశామని చెప్పారు.

# క్యాన్సర్‌కు కొత్త మందు..

- 9 ఏళ్ల చిన్నారి పేరుతో 'ఏవోహెచ్1996'



వాషింగ్టన్: అమెరికా పరిశోధకులు క్యాన్సర్‌కు కొత్త మందును అభివృద్ధి చేశారు. దీనికి ఏవోహెచ్1996గా పేరు పెట్టారన్నారు. ఒక పాపకు నివాళిగా ఈ డ్రగ్‌కు పేరుపెట్టారు. చివరి నంబర్స్ ఆ పాప పుట్టిన సంవత్సరానికి గుర్తుగా పెట్టామని పరిశోధకులు వివరించారు. అన్నా ఓలివియా హీలీ (ఏవోహెచ్) అనే చిన్నారి 1996లో అమెరికాలోని ఇండియానాలో జన్మించింది. న్యూరోబ్లాస్టోమా క్యాన్సర్ బారిన పడిన ఆ చిన్నారి పోరాడి తన తొమ్మిదవ ఏటా 2005లో మరణించిందని, తన మరణం పరిశోధకులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. దీంతో ఇకపై ఈ వ్యాధి బారిన పడి ఏ ఒక్క చిన్నారి ప్రాణం పోకూడదనే ఉద్దేశంతో ఈ డ్రగ్‌ను అభివృద్ధి చేశారన్నారు. కాలిఫోర్నియాలోని హెూప్ హాస్పిటల్‌లో ఈ డ్రగ్‌కు క్లినికల్ ట్రయల్ జరుగుతున్నట్లు పరిశోధకులు తెలిపారు. కాగా, న్యూరోబ్లాస్టోమా నాడీ కణాల్లో ప్రారంభమై, పిండంపై ప్రభావం చూపుతుంది. సుదీర్ఘ కాలం పరిశోధనల తర్వాత ఈ డ్రగ్‌ను కనుగొన్నారు.

# సింగపూర్‌లో డ్రగ్స్ కేసుపై మరో ఉరి



కౌలాలంపూర్: డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో సింగపూర్ ప్రభుత్వం మరో వ్యక్తిని ఉరి తీసింది. 54 గ్రాముల హెరాయిన్ ను అక్రమంగా రవాణా చేసినందుకు గాను మహ్మద్ షాలేహ్ అబ్దుల్ లతీఫ్ (39) అనే ఖైదీని గురువారం చాంగి జైల్లో ఉరి తీసినట్లు సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో తెలిపింది. డ్రగ్స్ కేసుల్లో సింగపూర్ సర్కారు గత రెండు వారాల్లో ముగ్గురికి ఉరి శిక్షను అమలు చేసింది. ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం ఐదుగురిని ఉరి తీసింది. లతీఫ్ 2016లో డ్రగ్స్ డెలివరీ చేస్తూ పట్టుబడ్డాడు. అతనికి 2019లో మరణ శిక్ష పడింది. అతడు క్షమాభిక్ష కోరగా... నిరుడు రిజెక్ట్ అయింది. కరోనా కారణంగా సింగపూర్ ప్రభుత్వం ఉరి శిక్షలను రెండేండ్లు నిలిపివేసింది. నిరుడు మార్చి నుంచి మళ్లీ అమలు చేస్తున్నది.

# మెక్సికోలో ఘోర ప్రమాదం

- లోయలో పడ్డ బస్సు.. 18 మంది మృతి
- ఈ ప్రమాదంలో ఆరుగురు భారతీయులు



మెక్సికో: మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం... లోయలోకి దూసుకెళ్లిన బస్సు.. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ బస్సులో ఆరుగురు భారతీయులు కూడా ఉన్నారు. తక్షణమే సహాయ చర్యలు చేపట్టడానికి కూడా వీలు కాలేదు. ఎందుకంటే బస్సు 50 మీటర్ల లోయలోకి దూసుకెళ్లింది. గురువారం తెల్లవారు జామున ఎలైట్ ప్యాసెంజర్ లైన్‌కి చెందిన ఒక బస్సు మెక్సికో రాజధాని టెపిక్‌కు సమీపంలో బర్రాన్కా బ్లాంకా వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది.

ప్రమాదం సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో 15 మంది పెద్దలు, ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 20 మంది క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. బస్సులో ఆరుగురు భారతీయులు కూడా ఉన్నట్లు అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. అయితే మృతుల్లో భారతీయులు ఉన్నారా అనే విషయాన్ని వెంటనే వెల్లడించలేమని చెప్పారు. భారతీయులతో పాటుగా ఆఫ్రికన్ దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. టిజువానా అనే సరిహద్దు నగరానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఇలా వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలపై పౌరులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# విమానం ల్యాండింగ్ సమయంలో టైర్‌లో పగిలి మంటలు

- షాకింగ్ ల్యాండింగ్ సంఘటన, ఒకరికి గాయలు



అట్లాంటా ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన షాకింగ్ సంఘటనలో, డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టైరులో ల్యాండింగ్ సమయంలో మంటలు చెలరేగాయని అధికారులు తెలిపారు. వర్జీనియా నుండి 190 మంది ప్రయాణికులతో బయలుదేరిన బోయింగ్ 757 విమానం సాయంత్రం 6 గంటలకు హార్ట్‌ఫీల్డ్-జాక్సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతున్న సమయంలో ఈ సంఘటన ఏర్పడింది. ట్యాక్సీవేపై విమానం అనేక అత్యవసర వాహనాలతో చుట్టుముట్టినట్లు తెలిపారు. ప్రయాణీకులను ఖాళీ చేయడానికి గాలితో కూడిన స్లయిడ్ ఉపయోగించరని అన్నారు. దురదృష్టవశాత్తు, తరలింపు సమయంలో ఒక వ్యక్తి గాయపడ్డారని అన్నారు.

డెల్టా ఎయిర్‌లైన్స్ ల్యాండింగ్‌ను సురక్షితంగా నిర్వహించినందుకు విమాన సిబ్బందికి, హార్ట్‌ఫీల్డ్-జాక్సన్ అట్లాంటా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఫస్ట్ రెస్పాండర్‌లకు వారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పుతిన్ విమర్శకుడికి 19 ఏళ్ల జైళ్ల శిక్ష!



రష్యా (1151)లో అవినీతి వ్యతిరేక ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, విపక్ష నేత అలెక్సీ నావల్నీ (11)ని ఓ కేసులో స్థానిక కోర్టు దోషిగా తేల్చి చెప్పింది. ఫౌండేషన్ కార్యకలాపాలతో పాటు తన సహచరుల ప్రకటనలకు వ్యతిరేకంగా నమోదైన ఈ కేసులో అయనకు 19 ఏళ్ల జైలుశిక్ష విధించారు. మరోవైపు... ఇప్పటికే వివిధ కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తోన్న నావల్నీకి ఇది మూడో కారాగార శిక్ష రష్యా అధ్యక్షుడు పుతిన్ విధానాలను తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న నాయకుడే అలెక్సీ నావల్నీ. యాంటీ కరప్షన్ ఫౌండేషన్‌తోపాటు 'రష్యా ఆఫ్ ది ఫ్యూచర్ పార్టీ నేతగా ఉన్న నావల్నీ. ప్రభుత్వ ఉన్నతాధికారుల అవినీతిని బయటపెట్టారు. క్రెమ్లిన్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్‌పై పోటీ చేయడంతో దేశవ్యాప్తంగా ఆయనకు ఆదరణ లభించింది. గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో అయనపై విష ప్రయోగం జరిగింది. దాదాపు ఐదు నెలలపాటు జర్మనీలో చికిత్స పొందారు. పుతిన్‌పై పోరాటం ఆపేది లేదంటూ 201 జనవరిలో తిరిగి రష్యాకు చేరుకున్న ఆయన్ను పోలీసులు విమానాశ్రయంలోనే అరెస్టు చేశారు. వివిధ కేసుల్లో రెండున్నరేళ్లు, తొమ్మిదేళ్ల జైలు శిక్ష పడింది. తాజాగా మరో కేసులో 18 ఏళ్ల జైలు శిక్ష విధించారు.

# పాక్ బియ్యానికి ఫుల్ డిమాండ్..

ఇస్లామాబాద్: ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతున్న పాకిస్థాన్‌కు భారత్ తీసుకున్న నిర్ణయం కలిసి వచ్చింది. వచ్చే పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని బాస్మతి రైస్ మినహా... బియ్యం ఎగుమతులను భారత్ నిలిపివేసింది. దీంతో చాలా దేశాల్లో రైస్ కొరత ఏర్పడింది. ఇది కాస్త పాకిస్తాన్‌కు కలిసి వచ్చింది. ప్రస్తుతం ఆ దేశ బియ్యానికి ప్రపంచ మార్కెట్‌లో ఫుల్ డిమాండ్ ఏర్పడింది. కంపెనీలకు ఆర్డర్స్ విపరీతంగా పెరిగాయని పాక్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ చైర్మన్ చెలా రామ్ కెవ్లానీ తెలిపారు. ఇంటర్నేషనల్ కొనుగోలుదారులు పాక్ ఎగుమతి దారులవైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. అమెరికా, బ్రిటన్‌తో పాటు యూరప్ దేశాల నుంచి డిమాండ్ పెరిగిందన్నారు. కాగా, భారత్ బియ్యం ఎగుమతి బ్యాన్ చేయకముందు పాక్ బియ్యం టన్నుకు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో రూ.37,257 ఉండగా... ఇప్పుడది రూ.41,400కు పెరిగింది. కొద్దిరోజుల్లో అది రూ.50,000కు కూడా పెరగవచ్చని అన్నారు.



# బంగ్లాదేశ్‌లో ఏటా అత్యధికంగా డెంగ్యూ మరణాలు నమోదుతున్నాయి




బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో ఏటా అత్యధికంగా డెంగ్యూ మరణాలు నమోదవు తున్నాయి. మరో 10 మంది డెంగ్యూ మరణాలతో, దోమల వల్ల కలిగే వ్యాధితో మరణించిన వారి సంఖ్య 283కి చేరుకుంది, ఇది 23 సంవత్సరాలలో అత్యధికం. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ప్రకారం గతేడాది డెంగ్యూ కారణంగా 281 మంది ప్రాణాలు కోల్పోయారు. మొత్తం మరణాలలో 54 శాతం డెంగ్యూ షాక్ సింద్రోమ్, డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్ లేదా ఇతరుల వల్ల సంభవించినట్లు డిజిహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎండి షాహదత్ హుస్సేన్ తెలిపారు. ఆసుపత్రిలో సగటున 2.61 రోజులు ఉండడంతో చాలా మంది రోగులు డెంగ్యూతో చేరిన అతి తక్కువ సమయంలోనే మరణించారని తెలిపారు. నిపుణులు, వైద్యులు ఈ సంవత్సరం అసాధారణంగా అధిక మరణాల సంఖ్యను ఆలస్యంగా ఆసుపత్రిలో చేర్చడం, తిరిగి ఇన్ఫెక్షన్లు, నాలుగు డెంగ్యూ జాతులలో డెన్-2, డెన్-3 ఉనికికి కారణమని పేర్కొన్నారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, చేతిలో ఐదు నెలలు, డెంగ్యూ సంబంధిత మరణాలు ఈ సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉంది.

# చంద్రబాబు హయాంలోనే దళితులకు ఆత్మగౌరవం



మొట్టమొదటిసారి ఎస్సీ, ఎస్టీల కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్

లోక్‌సభ మొట్టమొదటి దళిత స్పీకర్ జి.ఎం.సి.బాలయోగి



ఎస్సీ, ఎస్టీల కోసం రూ.200 కోట్లకు పైగా విద్యుత్ బకాయిలు రద్దు

ఉమ్మడి ఏపీ శాసనసభ మొదటి మహిళా అధ్యక్షురాలు... కావలి ప్రతిభా భారతి

ఎస్సీల కోసం భూకొనుగోలు పథకం

సీఎస్ గా కాకి మాధవరావు నియామకం

యునైటెడ్ ఫ్రంట్ హయాంలో చంద్రబాబు సహకారంతోనే కేఆర్ నారాయణన్ రాష్ట్రపతి అయ్యారు.







## దళిత బంధు చంద్రబాబు